Bhavani Publication Trust https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక



ప్రజా TV PRAJA TELEVISION The People's Favour

రిపోర్టర్లు కావలెను

అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన

ప్రజా టెలివిజన్

యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622

మా యూట్యూబ్ చానల్‌ను
సపోర్ట్ చేయండి
8309979541

ప్రజా టెలివిజన్
తాజా వార్తలు, అప్‌డేట్,
లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్



సంపుటి : 25 | సంచిక : 352 | హైదరాబాద్ | బుధవారం 4 ఫిబ్రవరి 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR


# రేవంత్ అత్యాశ

## రెండోసారి సీఎం అంటూ.. తరచూ వల్లె వేస్తున్న అనుముల

### ఇప్పటికే జనంలో వ్యతిరేకత.. లాజిక్ కు అందని ఆలోచన

### అట కెక్కిన ఆరు గ్యారంటీలు.. అన్నింటా విఫలం

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2034 వరకు సీఎంగా కొనసాగుతానని సందర్భం వచ్చినప్పుడల్లా చెబుతున్నారు. పార్టీ గెలుస్తుందని చెప్పడం లేదు. తాను సీఎంగా ఉంటానని చెబుతున్నారు. దీనికి ఆయన చెప్పే కారణం కూడా ఆసక్తికరంగా ఉంటుంది. సాధారణంగా ప్రజలు ఏ పార్టీకైనా పదేళ్ల పాటు అవకాశం ఇస్తారని, టీడీపీ, కాంగ్రెస్, గతంలో బీఆర్ఎస్ హయాంలను ఉదాహరణగా చూపుతూ ఆయన తన టూ–టర్మ్ లాజిక్‌ను వివరిస్తున్నారు. కానీ, అప్పటి పరిస్థితులు వేరు.. ఇప్పుడు రేవంత్ గద్దె ఎక్కిన తీరు వేరు. 2029లో ఎన్నికలు జరిగినా, ప్రజలు మరోసారి కాంగ్రెస్‌కే పట్టం కడతారని, తద్వారా పదేళ్ల పాలన పూర్తవుతుందనేది ఆయన నమ్మకం. ప్రజాస్వామ్యంలో సెంటిమెంట్లు లేదా గత చరిత్ర ఎప్పుడూ ఒకేలా పని చేయవు. ఓటర్ల తీర్పు అనేది కేవలం కాలక్రమ సమీకరణాల మీద కాకుండా, ప్రస్తుత ప్రభుత్వ పనితీరు, హామీల అమలు, క్షేత్రస్థాయిలో ప్రజల్లో ఉన్న సంతృప్తిపై ఆధారపడి ఉంటుంది. పదేళ్ల పాటు అధికారం దక్కుతుందనే ధీమా ఒక్కోసారి పాలకుల్లో అతివిశ్వాసం కలిగించే ప్రమాదం ఉంటుంది. గతంలో బీఆర్ఎస్ కూడా ముచ్చటగా మూడోసారి గెలుస్తామని ధీమాగా ఉన్నప్పటికీ, ప్రజలు ప్రత్యామ్నాయం వైపు మొగ్గు చూపిన విషయాన్ని గుర్తు చేసుకోవచ్చు. 2034 వరకు లక్ష్యాలను నిర్దేశించుకుని ఫ్యూచర్ సిటీ వంటి భారీ ప్రాజెక్టులను ప్లాన్ చేయడం ఒక దార్శనికతగా కనిపించినప్పటికీ, అధికారం అనేది ఐదేళ్ల పరీక్ష అని మర్చిపోకూడదు. రాజకీయాల్లో ప్రతిరోజూ కొత్త సవాళ్లు ఎదురవుతాయి. సెంటిమెంట్లు ఎలా ఉన్నా,

- మిగతా 2వ పేజీలో



సాధారణంగా ప్రజలు ఏ పార్టీకైనా పదేళ్ల పాటు అవకాశం ఇస్తారని, టీడీపీ, కాంగ్రెస్, గతంలో బీఆర్ఎస్ హయాంలను ఉదాహరణగా చూపుతూ ఆయన తన టూ-టర్మ్ లాజిక్‌ను వివరిస్తున్నారు. కానీ, అప్పటి పరిస్థితులు వేరు.. ఇప్పుడు రేవంత్ గద్దె ఎక్కిన తీరు వేరు. 2029లో ఎన్నికలు జరిగినా, ప్రజలు మరోసారి కాంగ్రెస్‌కే పట్టం కడతారని, తద్వారా పదేళ్ల పాలన పూర్తవుతుందనేది ఆయన నమ్మకం.



# సహనానికి దక్కిన విజయం!

## అమెరికా సుంకాలపై విమర్శలు వచ్చినా భరించాం

- అమెరికాతో వాణిజ్య ఒప్పందం అతిపెద్ద డీల్: ప్రధాని
- దాని ఫలితాలను మీరిప్పుడు చూస్తున్నారు
- అమెరికా సుంకాల తగ్గింపుపై ప్రధాని
- ఒప్పందానికి తుది మెరుగులు..

త్వరలోనే ప్రకటన: కేంద్ర మంత్రి గోయల్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3: అమెరికాతో వాణిజ్య ఒప్పందం, ట్రంప్ సుంకాల తగ్గింపు తమ సహనానికి దక్కిన విజయమని ప్ర?ధాని మోదీ పేర్కొన్నారు. ఈ ఒప్పందంతో అనుకూలమైన ఆర్థిక వాతావరణం ఏర్పడిందని, భారత్‌లో ప్రతి ఒక్కరూ దీనితో ప్రయోజనం పొందుతారని చెప్పారు. మంగళవారం ఢిల్లీలో జరిగిన ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ భేటీ సందర్భంగా మోదీ

- మిగతా 2వ పేజీలో



## హార్వర్డ్, అంతరిక్షం వెళ్లినా..

# నీ చెత్త బుద్ధి మారదు

తెలంగాణకు కేసీఆర్ జాతిపిత

ఆంధ్ర పాలకుల బూట్లు తూడుస్తుంటే ఉద్యమం గురించి ఎలా తెలుస్తుంది?

రేవంత్‌రెడ్డిపై హరీశ్ ఆగ్రహం

హైదరాబాద్, ఫిబ్రవరి 3 : కేసీఆర్‌పై కడుపులో కత్తులు, నోటిలో విషం పెట్టుకున్న రేవంత్ రెడ్డి తన అజీర్తిని, అక్కసును మరో సారి బయటపెట్టారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. రావి నారాయణరెడ్డి జాతీయ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో జస్టిస్ సుదర్శన్‌రెడ్డి హేట్ స్పీచ్‌పై హిత బోధ చేసిన కొద్ది నిమిషాలు కూడా

- మిగతా 2వ పేజీలో



# లోక్‌సభలో అదే రగడ

## 8 మంది విపక్ష సభ్యుల సస్పెన్షన్

- సమావేశాలు ముగిసేదాకా వేటు
- నరవణె పుస్తకంపై కొనసాగిన వివాదం 2లో
- దానిపై మాట్లాడనివ్వాలన్న రాహుల్
- పోడియంపైకెక్కి సభ్యుల నిరసనలు
- కాగితాలు చించి స్పీకర్‌పైకి విసిరివేత



# సర్వేల్లో 90% కాంగ్రెస్‌కే సానుకూలం

## మునిసిపల్ ఎన్నికల ప్రచారానికి మిగిలింది వారమే.. ఇన్‌చార్జి మంత్రులు కలువుకొని వెళ్లాలి

రెండ్రోజులకోసారి జూమ్‌లో భేటీ.. మంత్రులతో సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి

లోక్‌సభ నియోజకవర్గాల వారీగా సమీక్ష.. వార్డుల్లో బీసీలకు 56 శాతం ఇచ్చినట్లు లెక్క

ఫిబ్రవరి 3 (ప్రజాతీర్పు)

మునిసిపల్ ఎన్నికల ప్రచారానికి ఇంకా వారం రోజులు మాత్రమే సమయం ఉందని.. మంత్రులు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ పార్టీ యంత్రాంగం మొత్తం క్షేత్రస్థాయిలోనే ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. నాయకులను సమన్వయం చేసుకోవాలని, అందరూ ఐక మత్యంగా పనిచేయాలని మంత్రులకు స్పష్టం చేశారు. మంత్రులు ఇన్ చార్జులుగా వ్యవహరిస్తున్న లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలోని నాయకులను సమన్వయం చేసుకొని, ముందుకెళ్లాలని తెలిపారు. తాజా సర్వేల ప్రకారం మునిసిపాలిటీల్లో 90 శాతం మేరకు కాంగ్రెస్ పార్టీకే అనుకూలంగా ఉన్నాయన్నారు. మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డి

- మిగతా 2వ పేజీలో





# నిన్న సీజ్ నేడు సెటిల్మెంట్?

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ 59,లో హడావుడి గా అక్రమ షెడ్ అని టౌన్ ప్లానింగ్ అధికారులు సీజ్ చేసిన షెడ్ ని, కేవలం రెండో రోజె ఎలా తెరుచుకుంది? చట్టాలు అమలయ్యేది సామాన్యులకేనా? బడా బాబులకి వర్తిచవా? దుండగల్ సర్కిల్ 59 కి కూతావేటు దూరంలో వున్నా డీ పోచంపల్లి రోడ్ లో సబస్టేషన్ ఎదురుగా సీజ్ చేసిన షెడ్ సీజ్ బ్యానర్ తీసివేయడం మళ్లీ పనులు కొనసాగడం చూస్తుంటే, టౌన్ ప్లానింగ్ శాఖలో భారీ అవినీతి జరుగుతోందనే అనుమానాలు బలపడుతున్నాయి. అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పే అధికారులు, వాస్తవంలో మాత్రం బడా బాబులకే వాత్తాసు పలకడం షరా మాములుయినది అని ప్రజలు వాపోతున్నారు.ఇవ్యావహారం పై వేజిలెన్స్ వ్యవస్థ ఉన్నట్టా లేనట్టా? చట్టాన్ని చేతులకి తీసుకొని ఇష్టఅనుశారంగా వ్యవహరిస్తున్న అక్రమ నిర్మాణ దారుడిపై చర్యలు తీసుకుంటారా లేదా?ఈ వ్యవహారంపై విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

- ప్రజాతీర్పు , దుండిగల్



# కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టండి

## భారాస శ్రేణులకు కేటీఆర్ దిశానిర్దేశం

2

# బయోఫార్మా–'శక్తి'తో హైదరాబాద్‌కు మేలు

## జాతీయ రహదారి ప్రాజెక్టుల్లోనే రూ.42 వేల కోట్లు

తెలంగాణకు సముచిత నిధులు దక్కాయి

మెడికల్ టూరిజం హబ్‌ను తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తా

బడ్జెట్‌పై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



# రేవంత్ అత్యాశ

(మొదటి పేజీ తరువాయి)

అంతిమంగా పాలన బాగుంటేనే ప్రజలు రెండోసారి అవకాశం ఇస్తారు. రేవంత్ రెడ్డి తన పదేళ్ల కలను సాకారం చేసుకోవాలంటే, ముందుగా ఈ ఐదేళ్లలో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలి.

**ఆరు గ్యారెంటీ లకు మంగళం**

రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు ఆరు గ్యారెంటీ లు అంటూ ఉదరగొట్టారు. అధికారం లోకి వచ్చిన తరువాత మహిళలకు ఫ్రీ బస్ తప్ప.. ఇంకే గ్యారెంటీ అమలు కాలేదు. అవ్వన్నీ బూటకం అని తేలింది. పింఛన్ ఎప్పుడు ఇస్తారో తెలియదు. ఖజానా ఖాళీ అంటూ సీఎం, మంత్రులు చేస్తున్న ఖర్చుకు లెక్కే లేదు.. పథకాలు ఆటకెక్కయి. నాడు రెండో సారి అధికారం లోకి వచ్చిన వారు అంతో.. ఇంతో ప్రజలకోసం పని చేశారు.. ఇక గత ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలు దేశంలో చర్చకు దారి తీశాయి. అయినా జనం మూడో సారి అధికారం ఇవ్వలేదు..

**రేవంత్ పై అసంతృప్తి**

ఇప్పటికే రేవంత్ ప్రభుత్వం పై ప్రజల్లో వ్యతిరేకత వచ్చింది.. నగరాలు, పట్టణాలు, గ్రామాలు ఇలా ప్రతి చోట రేవంత్ సర్కార్ వద్దంటున్నారు.. ఈ క్రమంలో రేవంత్ రెండో సారి సీఎం కావడం అత్యాశే అవుతుంది.

# బయోఫార్మా-'శక్తి'తో హైదరాబాద్‌కు మేలు

## జాతీయ రహదారి ప్రాజెక్టుల్లోనే రూ.42 వేల కోట్లు

### తెలంగాణకు సముచిత నిధులు దక్కాయి

### మెడికల్ టూరిజం హబ్‌ను తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తా

### బడ్జెట్‌పై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



హైదరాబాద్: ఉచితాలు ప్రవేశపెట్టడమే బడ్జెట్ అని కొన్ని రాజకీయ పార్టీలు ఆలోచిస్తున్నాయని, కానీ ఈసారి కేంద్ర బడ్జెట్ అన్ని వర్గాల సంక్షేమం కోసం వికసిత్ భారత్ లక్ష్యంగా రూపుదిద్దుకుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఈ బడ్జెట్ ద్వారా ప్రధాని తెలంగాణకు ఇవ్వాల్సినన్ని నిధులు ఇచ్చారని.. జాతీయ రహదారి ప్రాజెక్టుల్లోనే రూ. 42 వేల కోట్లు దక్కడమే ఇందుకు నిదర్శమన్నారు. మంగళవారం భాజపా రాష్ట్ర కార్యాలయంలో కిషన్‌రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

"ఇది మేధావులు మెచ్చిన బడ్జెట్. తెలంగాణ ప్రజలకు చెప్పేది ఒక్కటే. ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రానికి కావాల్సిన అభివృద్ధి పనులు పూర్తి చేస్తారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఇబ్బంది లేకుండా కొనసాగిస్తాం. హైదరాబాద్ అనేక రంగాలకు కేంద్రంగా మారింది. డేటా సెంటర్ల హబ్, వైద్య ఆరోగ్య పరిశోధన, ఐటీ హబ్.. ఇలా హైదరాబాద్ హబ్‌లకే హబ్‌గా అవతరించింది. వచ్చే అయిదేళ్ల కోసం బడ్జెట్‌లో రూ.10 వేల కోట్లతో ప్రకటించిన బయోఫార్మా - 'శక్తి' (స్ట్రాటజీ ఫర్ హెల్త్ కేర్ అడ్వాన్స్‌మెంట్ త్రూ నాలెడ్జ్, టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్) కార్యక్రమం ద్వారా ఫార్మా రాజధానిగా ఉన్న హైదరాబాద్‌కు ఎంతో మేలు జరుగుతుంది. దీని కింద హైదరాబాద్‌లో ఉన్న 'నైపర్'ను మరింత అభివృద్ధి చేయనున్నారు. క్లినికల్ ట్రయల్స్ రంగంలో కూడా 'నైపర్' ద్వారా పరిశోధనలు పెరుగుతాయి. 'ఎస్ఏఎస్‌సీఐ' పథకం కింద ఇప్పటివరకు రూ. 9502 కోట్లు కేంద్రం ఇచ్చింది.

రామప్ప ఆలయ అభివృద్ధికి రూ. 73.74 కోట్లు, సోమశిల వెల్‌నెస్ సెంటర్ కోసం రూ. 68.10 కోట్లు కేటాయించింది. త్వరలో ఈ పథకం కింద హైదరాబాద్ అభివృద్ధికి కూడా నిధులు రానున్నాయి. రాష్ట్రానికి ప్రధాన మంత్రి ఆవాస్ యోజన అర్బన్ కింద 1.3 లక్షల ఇళ్లకు రూ.2,190 కోట్లు కేటాయించనుంది. గ్రామీణ ప్రాంతాల్లో ఇదే పథకం కింద రూ.2,160 కోట్లు అందనున్నాయి. హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగానికి రూ.21,629 కోట్లను కేంద్రం కేటాయించింది. దేశంలో 7 హైస్పీడ్ రైల్ ఎలివేటెడ్ కారిడార్లను ప్రకటిస్తే అందులో మూడు హైదరాబాద్ నుంచే ప్రారంభం అవుతాయి. దేశవ్యాప్తంగా 5 మెడికల్ టూరిజం హబ్‌లను ప్రకటించారు. అందులో రాష్ట్రానికి ఒకటి వచ్చేలా నా వంతు కృషి చేస్తా" అని కిషన్‌రెడ్డి వివరించారు. నైనీ బ్లాక్ టెండర్లపై విచారణకు వేసిన కమిటీపై విలేకరులు అడిగిన ప్రశ్నకు కిషన్‌రెడ్డి బదులిస్తూ.. సింగరేణిని గత భారాస, ఇప్పుడు కాంగ్రెస్ తమ ప్రైవేటు లిమిటెడ్‌లా వాడుకొని.. దోచుకున్నాయని మండిపడ్డారు. నైనీ బ్లాక్ విషయంలో మంత్రులు రెండు వర్గాలుగా విడిపోయి గొడవలు పెట్టుకుంటున్నారని కిషన్‌రెడ్డి ఆరోపించారు.

# హార్వర్డ్, అంతరిక్షం వెళ్లినా.. నీ చెత్త బుద్ధి మారదు

(మొదటి పేజీ తరువాయి)



గడవకముందే, అదే వేదికపై రేవంత్ రెడ్డి తన అసలు స్వభావాన్ని, తన మాటల ద్వారానే బయటపెట్టుకున్నారని దుయ్యబట్టారు. హేట్ స్పీచ్‌పై ఉపన్యాసం ముగియకముందే, రేవంత్ రెడ్డి హేట్ స్పీచ్‌కు లైవ్ డెమో ఇచ్చారని విమర్శించారు. ' నువ్వు అమెరికాలోని హార్వర్డ్ వెళ్లినా, అంతరిక్షం వెళ్లినా నీ చెత్త బుద్ధి మారదు, నోటి మురికి పోదు అన్నది సుస్పష్టమైంది ' అని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. మంగళవారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ హేట్ స్పీచ్ అంటే ఏమిటో చెప్పడానికి పుస్తకాలు అవసరం లేదని, రేవంత్ రెడ్డి ప్రసంగాలు చాలన్నారు. అమెరికా వెళ్లి హార్వర్డ్‌లో నాలుగు రోజులు చదువుకున్నా.. రేవంత్ రెడ్డి తన వెనకటి గుణం మాత్రం మార్చుకోదన్నారు. రేవంత్‌రెడ్డికి కనీస సంస్కారం రాలేదు. చిల్లర మాటల్లో, వెకిలి చేతల్లో ఎలాంటి మార్పు రాలేదని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ద్వేష రాజకీయాలకు, నరం లేని నాలుకతో విషం చిమ్మే కుసంస్కారానికి నిలువెత్తు నిదర్శనం రేవంత్ రెడ్డి అని అన్నారు. దేశానికి గాంధీ జాతిపిత అయినట్లే, తెలంగాణను సాధించిన కేసీఆర్ జాతి పితనే అని హరీశ్‌రావు పేర్కొన్నారు. నాలుగు కోట్ల ప్రజలు ఏకమై స్వరాష్ట్రం కోసం కొట్లాడుతుంటే ఆంధ్రా పాలకుల బూట్లు తుడుస్తున్న నీకు కేసీఆర్ గురించి, తెలంగాణ ఉద్యమం గురించి ఎలా తెలుస్తుంది..? అని ఆయన సీఎం రేవంత్‌రెడ్డి నిలదీశారు. ఉద్యమకారులపైకి తుపాకీ ఎక్కుపెట్టిన నీకు ఉద్యమకారుల గురించి మాట్లాడే హక్కు ఉందా..? ప్రశ్నిస్తే, నిలదీస్తే అరెస్టులు, కేసులతో నిరంకుశంగా వ్యవహరిస్తున్న నీకు ప్రజాస్వామ్య విలువల గురించి మాట్లాడే హక్కు ఉందా రేవంత్‌రెడ్డి అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# సర్వేల్లో 90%

# కాంగ్రెస్‌కే సానుకూలం

(మొదటి పేజీ తరువాయి)



తన క్యాంపు కార్యాలయంలో మంత్రులతో మునిసిపల్ ఎన్నికలపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షీ నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రులు తాము బాధ్యులుగా ఉన్న లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలోని కార్పొరేషన్లు, మునిసిపాలిటీల్లో పార్టీ బలాలు, బలహీనతలు, అభ్యర్థుల వివరాలు, గెలుపు అవకాశాలతో కూడిన సమగ్ర నివేదికలను అందజేశారు. అదే సమయంలో సీఎం రేవంత్ తాజా సర్వే వివరాలనూ తెప్పించారు. నివేదికలన్నింటినీ సమీక్షించిన అనంతరం.. 90 శాతం మునిసిపాలిటీల్లో కాంగ్రెస్ కచ్చితంగా గెలుస్తుందన్న అంచనాకు వచ్చారు. పార్టీ గుర్తుపై జరిగే ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలని మంత్రులకు దిశానిర్దేశం చేశారు. ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించిన లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలోని మునిసిపాలిటీలు, కార్పొరేషన్లతో పాటు సొంత జిల్లాల్లోని నేతలనూ సమన్వయం చేసుకోవాలని చెప్పారు. మంత్రులు, పార్టీ యంత్రాంగం వారం రోజులూ క్షేత్రస్థాయిలోనే ఉండి పనిచేయాలని ఆదేశించారు. పలు మునిసిపాలిటీల్లో నేతల మధ్య ఉన్న సమస్యలను పరిష్కరించాలని మంత్రులకు సూచించారు. ఓట్లు చీలకుండా చూసుకునే బాధ్యతను మంత్రులు, స్థానిక నాయకులు తీసుకోవాలని చెప్పారు. కొత్త, పాత నేతలను సమన్వయం చేసుకొని, గెలిపించే బాధ్యత ఇన్‌చార్జి మంత్రులదేనని అన్నారు. వారం రోజులూ మునిసిపల్ ఎన్నికలపైనే దృష్టి పెట్టి పనిచేయాలని చెప్పారు. నిజామాబాద్, కరీంనగర్ కార్పొరేషన్లు; ఆదిలాబాద్, మెదక్ మునిసిపాలిటీల్లో మరింత శ్రమించాలని సూచించారు. ఇకపై రెండురోజులకోసారి జూమ్ ద్వారా సమావేశమై సమీక్షించుకుందామని తెలిపారు. కాగా, మునిసిపాలిటీలు, కార్పొరేషన్ల వారీగా వార్డులు, డివిజన్లలో దాదాపు 56 శాతం మేరకు బీసీలకే కేటాయించినట్లు సమీక్షలో లెక్క తేల్చారు. అలాగే ఈ ఎన్నికల్లో రెబల్స్ బెడదను కనిష్ఠ స్థాయికి తగ్గించినట్లుగా గుర్తించారు. ఈ సమస్య 1-2 శాతం మధ్యలోనే ఉంటుందని తేల్చారు. టీపీసీసీతో సమన్వయం చేసుకొని, ఆ మాత్రం కూడా లేకుండా చూడాలని సీఎం రేవంత్ మంత్రులకు సూచించారు. ఈ సమావేశానికి డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌లు హాజరు కాలేదు. వారు జిల్లా పర్యటనలో ఉన్నందున రాలేకపోయారని, వారితో ఫోన్‌లో మాట్లాడామని మహేశ్ గౌడ్ చెప్పారు.

**మునిసిపాలిటీలు, కార్పొరేషన్లకు పరిశీలకులు**

మునిసిపల్ ఎన్నికలు లేని జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సేవలను ఈ ఎన్నికల్లో వాడుకోవాలని సమావేశంలో నిర్ణయించారు. ఎన్నికలు లేని గ్రేటర్ హైదరాబాద్, వరంగల్ వంటి జిల్లాల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సీనియర్ నేతలు, మాజీ ప్రజాప్రతినిధులు, టీపీసీసీ ఆఫీస్ బేరర్లను ఎన్నికలు జరుగుతున్న మునిసిపాలిటీలు, కార్పొరేషన్లకు పరిశీలకులుగా పంపనున్నట్లు మహేశ్‌గౌడ్ వెల్లడించారు. హార్వర్డ్ యూనివర్సిటీలో కోర్సును పూర్తి చేసిన సీఎం రేవంత్‌ను మంత్రులు సన్మానించారు.

**నేడు మిర్యాలగూడకు సీఎం..**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఆయన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. సీఎం బహిరంగ సభ నేపథ్యంలో అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మంగళవారం జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, ఎస్పీ శరద్‌చంద్ర పవార్ ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. సభకు హాజరయ్యే ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు.

**బందోబస్తుకు వెళ్తూ.. ఇద్దరు కానిస్టేబుళ్లకు ప్రమాదం**

సీఎం బందోబస్తు విధులకు వెళ్తున్న ఇద్దరు కానిస్టేబుళ్లు రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. మిర్యాలగూడ ట్రాఫిక్ పోల?సస్టేషన్‌లో పనిచేస్తున్న కానిస్టేబుళ్లు మదార్, సుర్హ?ష తమ బైక్‌పై సీఎం సభాస్థలికి బయలుదేరారు. ఈదులగూడ చౌరస్తా వద్దకు చేరుకోగానే, వెనుకనుంచి వచ్చిన కంటైనర్ లారీ వీరి బైక్‌ను బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో మదార్ ద్విచక్రవాహనం పైనుంచి ఎగిరిపడటంతో తలకు బలమైన గాయమైంది. మెరుగైన వైద్యం కోసం ఆయనను హైదరాబాద్‌కు తరలించారు. సుర్హ?షకు స్వల్ప గాయాలయ్యాయి.

# లోక్‌సభలో అదే రగడ

ఫిబ్రవరి 3 (ప్రజాతీర్పు)

లోక్‌సభలో ప్రతిష్టంభన కొనసాగుతోంది. ఆర్మీ మాజీ చీఫ్ ఎం.ఎం.నరవణె పుస్తకం ఉదంతంపై సోమవారం సభలో రేగిన వివాదం మంగళవారం కూడా కొనసాగింది. దానిపై తనను మాట్లాడనివ్వాలంటూ విపక్ష నేత రాహుల్‌గాంధీ పట్టుబట్టారు. అందుకు సభాపతి అనుమతించకపోవడంతో కాంగ్రెస్‌తో పాటు ఇతర విపక్ష సభ్యులు నిరసనలకు దిగారు. నినాదాలతో సభను హోరెత్తించారు. కాగితాలను చించి స్పీకర్ కేసి విసిరారు. పోడియంపైకి ఎక్కేందుకు ప్రయత్నించారు. ఈ ఉదంతం చివరికి ఎనిమిది మంది విపక్ష సభ్యుల సస్పెన్షన్‌కు దారితీసింది.

**ఉదయం నుంచే...**

మంగళవారం ఉదయం సభ ప్రారంభం కాగా నే రాహుల్‌గాంధీ మాట్లాడారు. 2020 నాటి భారత్, చైనా ఘర్షణకు సంబంధించి నాటి ఆర్మీ చీఫ్ నరవణె తన పుస్తకంలో పేర్కొన్న అంశాలకు సంబంధించి ఓ మేగజైన్లో వచి?చన వ్యాసాన్ని సోమవారం ఆయన సభలో ఉటంకించడం, అందుకు స్పీకర్ బిర్లా అభ్యంతరం తెలపడం తెలిసిందే. స్పీకర్ సూచించిన మేరకు సదరు వ్యాసాన్ని తాను ధ్రువీకరిస్తున్నట్టు మంగళవారం రాహుల్ సభలో ప్రకటించారు. ఈ మేరకు దానిపై తాను సంతకం చేసిన కాపీని సమరి?పంచారు. దాన్ని పరిశీలించాక స్పందిస్తానని సభాపతి స్థానంలో ఉన్న ప్యానెల్ స్పీకర్ తెన్నేటి కృష్ణప్రసాద్ ప్రకటించారు. అయినా నరవణె అంశంపై మాట్లాడేందుకు రాహుల్ తిరిగి ప్రయత్నించారు. దాంతో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెణ్ రిజిజు అభ్యంతరం తెలిపారు. స్పీకర్ ఒకసారి రూలింగ్ ఇచ్చాక అదే అంశాన్ని పదేపదే లేవనెత్తకుండా అక్కడితో వదిలేయాలని సూచించారు. తాను విపక్ష నేతనని, మాట్లాడేందుకు అనుమతి కోరాల్సిన అవసరం లేదని రాహుల్ బదులిచ్చారు. మేగజైన్‌లోని అంశంపై మాట్లాడి తీరతానని పట్టుబట్టారు. ప్యానెల్ స్పీకర్ మాత్రం ఇతర విపక్ష సభ్యులను మాట్లాడాల్సిందిగా కోరారు. కానీ వరుసగా ముగ్గురు సభ్యులు మాట్లాడేందుకు నిరాకరించారు. తద్వారా రాహుల్‌కు సంఘీభావం ప్రకటించారు. దాంతో ఎన్డీఏ భాగస్వామి టీడీపీకి చెందిన హరీశ్ బాలయోగిని మాట్లాడాల్సిందిగా ప్యానెల్ స్పీకర్ కోరారు. ఆయన మాట్లాడుతుండగా విపక్ష సభ్యులు అడ్డుకునేందుకు ప్రయత్నించారు. దాంతో సభ పదేపదే వాయిదా పడింది. అయినా పరిస్థితి అదుపులోకి రాకపోగా విపక్ష సభ్యులు కాగితాలు చించి స్పీకర్ కేసి విసిరారు. పోడియంపైకి, లోక్‌సభ సెక్రెటరీ జనరల్ టేబుల్‌పైకి ఎక్కేందుకు ప్రయత్నించారు. దాంతో తీవ్ర గందరగోళం నడుమ సభ మరోసారి వాయిదా పడింది. వారిని సస్పెండ్ చేయాల్సిందిగా రిజిజు తీర్మానం ప్రవేశపెట్టారు. సభ్యులు సభ పట్ల, సభాపతి అధికారాల పట్ల అమర్యాదగా ప్రవర్తించారని ఆక్షేపించారు. తీర్మానాన్ని సభ మూజువాణి ఓటుతో ఆమోదించింది. 8 మంది సభ్యులను ఏప్రిల్ 2న బడ్జెట్ సమావేశాలు ముగిసేదాకా సస్పెండ్ చేస్తున్నట్టు సభాపతి ప్రకటించారు. విపక్ష ఎంపీలు రాహుల్ నేతృత్వంలో పార్లమెంటు ఆవరణలో ధర్నాకు దిగారు.

**ప్రజాస్వామ్యానికి తీరని మచ్చ**

**స్పీకర్ ఓం బిర్లాకు రాహుల్ లేఖ**

జాతీయ భద్రతకు సంబంధించిన అంశంపై విపక్ష నేతను లోక్‌సభలో మాట్లాడకుండా అడ్డుకోవ డం ప్రజాస్వామ్యానికే తీరని మచ్చ అని రాహుల్‌గాంధీ మండిపడ్డారు. సభాపతి స్థానంలో ఉన్నవారు సోమ, మంగళవారాల్లో తనతో ప్రవర్తించిన తీరును తీవ్రంగా నిరసిస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ మేరకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు ఆయన లేఖ రాశారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై విపక్ష నేతను మాట్లాడకుండా అడ్డుకోవడం దేశ చరిత్రలో ఇదే తొలిసారని రాహుల్ అన్నారు. "కేంద్ర ప్రభుత్వ సూచన మేరకే స్పీకర్ నన్ను మాట్లాడనివ్వకుండా అడ్డుకున్నారు. ఇలా జరగడం మన పార్లమెంటరీ చరిత్రలోనే తొలిసారి!" అంటూ మండిపడ్డారు.

# కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టండి

## భారాస శ్రేణులకు కేటీఆర్ దిశానిర్దేశం

ఫిబ్రవరి 3 (ప్రజాతీర్పు)

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే ప్రజల్లో ఆ పార్టీ పట్ల తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను క్షేత్రస్థాయిలో ఎండగట్టాలని భారాస శ్రేణులకు సూచించారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జులు, మున్సిపల్ కోఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షులతో మంగళవారం ఆయన టెలికాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. "కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన ద్రోహాన్ని, హామీల అమలులో చేసిన మోసాన్ని ప్రజలు గమనిస్తున్నారు. ఈ ఎన్నికల్లో ఆ పార్టీకి ప్రజలు కచ్చితంగా బుద్ధి చెబుతారు. రాష్ట్రవ్యాప్తంగా భారాస పార్టీకి అనుకూల వాతావరణం నెలకొంది. రానున్న వారం రోజుల పాటు పార్టీ శ్రేణులంతా సమన్వయంతో కష్టపడితే.. భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయం. గత మున్సిపల్ ఎన్నికల్లో భారాస ప్రభంజనం ముందు ప్రతిపక్షాలు నిలవలేకపోయాయి. ఎన్నికల వ్యూహంలో సమన్వయం కీలకం. పార్టీ విజ్ఞప్తిని మన్నించి నామినేషన్లు ఉపసంహరించుకున్న రెబల్ అభ్యర్థులను సాదరంగా ఆహ్వానించాలి. పార్టీ క్రమశిక్షణకు కట్టుబడి త్యాగం చేసిన ప్రతి నాయకుడి ఇంటికి అభ్యర్థులు వెళ్లి, వారిని ప్రచారంలో భాగస్వాములను చేయాలి. వారికి తగిన గౌరవం ఇచ్చి.. కలిసికట్టుగా ముందుకు సాగాల్సిన బాధ్యత మున్సిపల్ సమన్వయకర్తలపై ఉంది. నామినేషన్ల ప్రక్రియ ముగిసిన నేపథ్యంలో.. క్షేత్రస్థాయి పరిస్థితులపై సమగ్ర నివేదికను వెంటనే పార్టీ కేంద్ర కార్యాలయానికి పంపాలి. చివరి ఘట్టమైన ప్రచారంపై దృష్టిసారిస్తూ.. ప్రతి నిమిషాన్ని సద్వినియోగం చేసుకోవాలి. జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రులు తమ పరిధిలోని మున్సిపాలిటీల్లో విజయావకాశాలను అంచనా వేసి, గెలుపు గుర్రాలను గట్టెక్కించేందుకు అవసరమైన కార్యాచరణ సిద్ధం చేయాలి. పోలింగ్ రోజు ఓటింగ్ శాతం పెంచడంపైనా నాయకులు ప్రత్యేక దృష్టి సారించాలి. ఎన్నికల్లో భారాస ఘనవిజయం సాధించి, అన్ని పట్టణాలపై గులాబీ జెండా ఎగురవేయాలి" అని కేటీఆర్ పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలిస్తామని హామీ ఇచ్చి.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట తప్పారని కేటీఆర్ విమర్శించారు. ఈమేరకు మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. "కేసీఆర్ హయాంలో భర్తీ ప్రక్రియ చివరి దశలో ఉన్న 65 వేల ఉద్యోగాలకు నియామక పత్రాలు ఇచ్చి.. తమ ప్రభుత్వం ఇచ్చినట్లుగా రేవంత్‌రెడ్డి గొప్పలు చెప్పుకొంటున్నారు. గడిచిన రెండేళ్లలో కొత్తగా కనీసం 10 వేల ఉద్యోగాలకు కూడా నోటిఫికేషన్లు ఇవ్వలేకపోయారు. జాబ్ క్యాలెండర్‌కు పాతరేశారు. నిరుద్యోగ భృతి ఊసేలేదు. ఉద్యోగావకాశాలు ఎప్పుడు కల్పిస్తారని నిరుద్యోగులు నిలదీస్తుంటే.. ఐదేళ్లలో 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని పీసీసీ అధ్యక్షుడితో సీఎం చెప్పిస్తున్నారు. ఉద్యోగాల భర్తీపై నిరుద్యోగులను మోసం చేసినందుకు ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలి. కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పేందుకు ఆదిలాబాద్ నుంచి అశోక్‌నగర్ చౌరస్తా వరకూ ప్రతి నిరుద్యోగి సిద్ధంగా ఉన్నారు" అని పేర్కొన్నారు.

# సహనానికి దక్కిన విజయం!

(మొదటి పేజీ తరువాయి)

ఈ అంశంపై మాట్లాడారు. భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం చాలా పెద్ద నిర్ణయమన్నారు. అమెరికా టారి?ఫలపై ప్రతిపక్షం ఎంతగా విమర్శలు చేసినా, తాము ఎంతో సహనంతో వ్యవహరించామని.. ఆ సహనంతో వచ్చిన ప్రతిఫలమేమిటో ఇప్పుడు అందరికీ కనిపిస్తోందని చెప్పారు. అంతర్జాతీయ స్థాయి వాణిజ్య చర్చల విషయంలో ప్రభుత్వ స్థిరమైన వైఖరి దీనితో స్పష్టమవుతోందని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న ఉద్రిక్తతల వల్ల ఎన్నో దేశాలు వాణిజ్యపరంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, కానీ భారత్ మాత్రం ప్రయోజనం పొందుతోందని స్పష్టం చేశారు. ప్రపంచ దేశాల క్రమం మారుతోందని, ఆ మార్పు భారత్‌వైపు మొగ్గుతోందని చెప్పారు. ఈ భేటీ సందర్భంగా కేంద్ర మంత్రులు, మిత్రపక్షాల నేతలు తొలుత ప్రధాని మోదీని గజమాలతో ఘనంగా సత్కరించారు. అమెరికా, ఈయూ, యూకే, ఒమన్ సహా 39 దేశాలతో వాణిజ్య ఒప్పందాల ఘనత మోదీకే దక్కుతుందన్నారు.

**ఒప్పందం తుదిదశలో ఉంది: గోయల్**

అమెరికా-భారత్ వాణిజ్య ఒప్పందం ఇంకా తుదిదశలో ఉందని, ఒప్పందానికి తుదిరూపు వచ్చాక భారత్, యూఎస్ సంయుక్త ప్రకటన విడుదల చేస్తాయని కేంద్ర వాణిజ్య మంత్రి గోయల్ చెప్పారు. మంగళవారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. సుదీర్ఘ చర్చలు, ఎన్నో తర్జనభర్జనల తర్వాత అమెరికాతో వాణిజ్య ఒప్పందం ఒక కొలిక్కి వచ్చిందని తెలిపారు. ఇతర దేశాలకన్నా కూడా మంచి ఒప్పందం కుదురుతోందని.. మన దేశ వ్యవసాయ, పాడి పరిశ్రమ ప్రయోజనాలకు ఎలాంటి నష్టం ఉండబోదని చెప్పారు. ప్రధాని మోదీ, ట్రంప్ మధ్య ఉన్న వ్యక్తిగత స్నేహం కారణంగానే అమెరికాతో మంచి ఒప్పందం జరుగుతోందని.. భారత్‌పై సుంకాలు 50శాతం నుంచి 18శాతానికి తగ్గుతున్నాయని పేర్కొన్నారు. కానీ కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు ఈ డీల్ విషయంలో దేశ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని, రాహుల్‌ది తిరోగమన మనస్తత్వమని ఆయన మండిపడ్డారు. ట్రంప్ సుంకాల తగ్గింపు నిర్ణయం భారత్‌కు ఎంతో అనుకూలమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల అన్నారు.

**'సున్నా'పై ఆందోళన**

ఇక అమెరికా ఉత్పత్తులపై దిగుమతి సుంకాలను భారత్ సున్నాకు తగ్గించడానికి అంగీకరించిందన్న ట్రంప్ ప్రకటనపైనా ఆందోళన వ్యక్తమవుతోంది. అదే జరిగితే అమెరికా చవక ఉత్పత్తులు స్థానిక మార్కెట్లను ముంచెత్తి.. స్థానిక రైతులు, వ్యాపారులకు తీవ్ర నష్టం తప్పదనే కలకలం రేగుతోంది. ఈ 'జీరో' టారిఫ్ అంశంపై కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ నుంచి ఎలాంటి ప్రస్తావన రాలేదు. వాణిజ్య ఒప్పందం వివరాలను ప్రకటించినప్పుడు దీనిపై స్పష్టత వచ్చే అవకాశముంది. రష్యా నుంచి చమురు కొనుగోళ్లను నిలిపివేయడానికి భారత్ అంగీకరించిందని ట్రంప్ పేర్కొనడంపై రష్యా అధ్యక్ష కార్యాలయం అధికార ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ స్పందించారు. భారత్‌తో రష్యా సంబంధాలు, చమురు కొనుగోళ్లపై ట్రంప్ చేసిన వ్యాఖ్యలను పరిశీలిస్తున్నామని మంగళవారం వెల్లడించారు. చమురు కొనుగోలు ఆపేస్తామన్న దిశగా భారత్ నుంచి రష్యాకు ఎలాంటి సమాచారం రాలేదని తెలిపారు. భారత్-అమెరికా ద్వైపాక్షిక సంబంధాలను తాము గౌరవిస్తామని.. కానీ భారత్-రష్యా వ్యూహాత్మక భాగస్వామ్యానికి ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు. అయితే ఇప్పటికే రష్యా సంస్థలకు ఇచ్చిన ఆర్డర్ల మేరకు చమురు కొనుగోళ్లు ఉంటాయని.. కొత్తగా ఆర్డర్లు ఉండబోవని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. కొన్ని నెలల క్రితం అమెరికా ఆంక్షలు విధించిన సమయంలోనే ఐఓసీ, బీపీసీఎల్ మినహా మిగతా ప్రభుత్వ రంగ రిఫైనరీలు రష్యా చమురు దిగుమతులను నిలిపివేశాయని, రిలయన్స్ కూడా దిగుమతులను తగ్గించిందని వెల్లడించాయి. ఇప్పుడీ సంస్థలూ కొనుగోలు ఆపేస్తాయని, రష్యా చమురు సంస్థలకు వాటా ఉన్న నయారా ఎనర్జీ రిఫైనరీ మాత్రం ఆ దేశ చమురు కొనుగోలు కొనసాగించే అవకాశం ఉందని తెలిపాయి.

# విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి..

**(గుండేటి రాజు జగిత్యాల జిల్లా స్టాఫ్ రిపోర్టర్, ప్రజాతీర్పు ,) ఫిబ్రవరి 3.**



జిల్లా పరిషత్ పాఠశాల ఆకస్మిక తనిఖీ

మంగళవారం రోజున మెట్ పెల్లి మండలం బండ లింగపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్య బోధన విధానం, విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజన పథకం అమలు, మౌలిక వసతులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. తరగతి గదిలో విద్యార్థుల పాఠ్యంశాల్లోని సెలబస్ ను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో ముఖాముఖి సంభాషణ జరిపి వారితో పాఠాలు చదివించి వారి భోదన స్థితి గతులను ప్రత్యేకంగా పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలకు పట్టుదలతో చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని ఆకాక్షించారు. పదవ తరగతి మ్యాథ్స్ సబ్జెక్టు నోట్ బుక్‌లను పరిశీలించారు. గణితం విషయంలో పిల్లలు కొంచెం వెనుకంజలో ఉన్నారని ఇంకా పురోగతి సాధించేలా చర్యలు తీసుకోవాలని,పదో తరగతి పరీక్షలకు రైటింగ్ బాగా ప్రాక్టీస్ చేస్తేనే మంచి మార్కులు వస్తాయని విద్యార్థులకు సూచించారు. భవిష్యత్తులో ఏమి అవ్వాలని ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకొని చదువుకుంటే కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు తెలియజేసి ప్రోత్సాహించారు. అనంతరం వీరూ పాఠశాలలోని 3వ తరగతి ఖీచీ పై పలు ప్రశ్నలు అడిగారు. మధ్యాహ్న భోజనంలో నాణ్యతను తప్పనిసరిగా పాటించాలని, విద్యార్థులకు పోషకాహారం అందేలా చూడాలని సూచించారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా తల్లిదండ్రులతో సంప్రదింపులు జరిపి అవగాహన కల్పించాలన్నారు. మధ్యాహ్నం భోజనంలో సన్నబియ్యం వాడాలి, వంటకాల కోసం గ్యాస్ సిలిండర్ లను ఉపయోగించే విధంగా చూడాలి, ప్రతి పాఠశాలలో కిచెన్ గార్డెన్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి. విద్యార్థులకు వైద్య పరీక్షలు సకాలంలో చేయాలి. ప్రభుత్వ మెను ప్రకారం రోజువారి వంటకాలు ఉండే విధంగా తగిన చర్యలు తీసుకోవాలి. పాఠశాలలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు అందే విధంగా సంబంధిత శాఖలు సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డిఓ శ్రీనివాస్, జిల్లా విద్యాధికారి కె. రాము, ఎంఈవో చంద్ర శేఖర్, మండల తహసిల్దార్ నీత, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.



## నిన్న సీజ్ నేడు సెటిల్మెంట్?

**దుండిగల్:( ప్రజా తీర్పు ) ఫిబ్రవరి 03**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ 59,లో హడావుడి గా అక్రమ షెడ్ అని టౌన్ ప్లానింగ్ అధికారులు సీజ్ చేసిన షెడ్ ని, కేవలం రెండో రోజె ఎలా తెరుచుకుంది? చట్టాలు అమలయ్యేది సామాన్యులకేనా? బడా బాబులకి వర్తిచవా? దుండగల్ సర్కిల్ 59 కి కూతావేటు దూరంలో వున్నా డీ పోచంపల్లి రోడ్ లో సబస్టేషన్ ఎదురుగా సీజ్ చేసిన షెడ్ సీజ్ బ్యానర్ తీసివేయడం మళ్లీ పనులు కొనసాగడం చూస్తుంటే, టౌన్ ప్లానింగ్ శాఖలో భారీ అవినీతి జరుగుతోందనే అనుమానాలు బలపడుతున్నాయి. అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పే అధికారులు, వాస్తవంలో మాత్రం బడా బాబులకే వాత్తాసు పలకడం షరా మాములుయినది అని ప్రజలు వాపోతున్నారు.ఇవ్యావహారం పై వేజిలెన్స్ వ్యవస్థ ఉన్నట్టా లేనట్టా? చట్టాన్ని చేతులకి తీసుకొని ఇష్టఋశారంగా వ్యవహరిస్తున్న అక్రమ నిర్మాణ దారుడిపై చర్యలు తీసుకుంటారా లేదా?ఈ వ్యవహారంపై విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



## షాద్ నగర్ మున్సిపల్ బీఆర్ఎస్ అభ్యర్థుల జాబితా విడుదల చేసిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్.

**షాద్ నగర్,ఫిబ్రవరి 3(ప్రజా తీర్పు ప్రతినిధి):**

అధికార కాంగ్రెస్ పార్టీ,బిజెపి పార్టీ అభ్యర్థులను ఓడించి దిగ్విజయంగా కౌన్సిలర్లుగా గెలుపొంది రావాలని షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పిలుపునిచ్చారు.అనంతరం షాద్నగర్ మున్సిపాలిటీ కౌన్సిలర్ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న అందరికీ బి ఫామ్ అందజేయడం జరిగిందన్నారు.బిఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న కౌన్సిలర్ అభ్యర్థుల జాబితాలోని వివరాలు..గౌస్ జానీ,చెట్ల నరసింహ,నందారం అశోక్ యాదవ్,చల్లవాని పాండు రంగారెడ్డి,అశ్విన్ ప్రవీణ్,రాజేందర్ సింగ్,ఈశ్వర్ రాజు,బిక్షపతి,చేగురి వేణుగోపాల్,చేరక అఖిల,పిల్లి శారద,ఎంఎస్ నటరాజన్,కొండ లక్ష్మీ మహేష్,బచ్చలి నరసింహ,కుందుటి మహేశ్వరి,ఓగ్గు జయలక్ష్మి కిషోర్,గౌసియా బేగం సలీం,ప్రేమలత యుగంధర్,ఆల్పా బేగం అబ్బు,పినమోని గోపాల్,జీటీ వసంత శీను,నడికూడా అనిత రఘునాథ్,ఈగ వెంకట్రాంరెడ్డి,జయంతి రాఘవేందర్,నక్కల వెంకటేష్,ఎస్పీ శివ,జూపల్లి శంకర్,చేగురి లక్ష్మీప్రసన్న వేణులను షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పలువురికి బీఫాంలను అందజేశారు.ప్రతి ఒక్కరు బిజెపి కాంగ్రెస్ పార్టీలో అభ్యర్థులను చిత్తుగా ఓడించి ఘన విజయం సాధించి షాద్నగర్ చైర్మన్ పదవి కైవసం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.



## రంగదాముని పల్లె లో ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో రవీందర్ రావు

**ప్రజా తీర్పు జగిత్యాల రూరల్ ఫిబ్రవరి 03**

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం రంగదాముని పల్లె గ్రామంలో. పెద్దగుట్ట ప్రాంతంలో, కాంటూరూ కందకాలు తవ్వకం పనులు చురుకుగా సాగుతున్నాయి. ఈ సందర్భంగా ఎంపీడీవో రవీందర్రావు, తన సిబ్బందితో కలసి ఉపాధి హామీ పనులను మంగళవారం రోజున పరిశీలించారు. ఉపాధిహామీ సిబ్బందితో మాట్లాడుతూ, ఎంతమంది ఉపాధి శ్రామికులు పనికి వస్తున్నారు, పనులు ఎంతవరకు వచ్చాయి ఒక్కొక్క శ్రామికునుకి ఎంత కూలీ పడుతోంది అని విచారించి, మాస్టర్లు పరిశీలించి తదితర విషయాలను ఉపాధి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు, పనులు చేసే చోట ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఉపాధి శ్రామికులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి స్రవంతి రాథోడ్ ,ఫీల్డ్ అసిస్టెంట్ నడిమెట్ల మహేష్ , జెల్లా అనిల్ కుమార్, ఉప సర్పంచ్ ఎలగందుల శ్రీనివాస్, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.



## అంత శివ అయం శివానామస్మర్ణ తో మార్మోగింది

**జీడిమెట్ల:( ప్రజాతీర్పు) ఫిబ్రవరి 3**

నియోజకవర్గం నల్ల గుట్టలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం (చిన్న శ్రీశైలం)లో శ్రీ దూడిమెట్ల సోమేష్ యాదవ్ గురు స్వామి ఆధ్వర్యంలో ద్వాదశి జ్యోతిర్లింగ శివ పూజ మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నప్రసాద కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిహెచ్ఎంసి డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ , రుద్ర అశోక్ మరియు పోలే శ్రీకాంత్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గురు స్వామి ని శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భాగంగా భక్తులకు అన్నప్రసాదం వితరణ చేయగా, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడుతూ ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగింది. ఈ సందర్భంగా శ్రీ దూడిమెట్ల సోమేష్ యాదవ్ గురు స్వామి మాట్లాడుతూ, "శివభక్తులందరికీ ఆధ్యాత్మిక శాంతి, ఆరోగ్యం, ఐశ్వర్యం కలగాలని స్వామివారిని ప్రార్థిస్తున్నాం. ద్వాదశి జ్యోతిర్లింగ శివ పూజ మహోత్సవం నిర్వహించడం ఎంతో పుణ్యప్రదమైన కార్యం. ఇటువంటి కార్యక్రమాల ద్వారా ధర్మం నిలబడుతుంది, సమాజంలో ఐక్యత పెరుగుతుంది. భక్తుల సహకారంతో ప్రతి సంవత్సరం ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు మరింత ఘనంగా నిర్వహించడానికి కృషి చేస్తాం" అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గురుస్వాములు వెంకట్ రెడ్డి, కృష్ణారెడ్డి, సురేష్ రెడ్డి, యాదిలాల్ ,రాజు, చంద్రమోహన్ రెడ్డి , స్థానిక నాయకులు, శివభక్తులు, మహిళలు, యువకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మహాశివరాత్రి జాతర ఏర్పాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్.

భీమేశ్వర ఆలయంలో పూజలు.

**ప్రజాతీర్పు ప్రతినిధి (పాష సయ్యద్)**
**వేములవాడ ఫిబ్రవరి 03:**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో రానున్న మహాశివరాత్రి జాతర ఏర్పాట్లను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా భీమేశ్వర ప్రధాన ఆలయానికి వచ్చే భక్తులు, వృద్ధులు, దివ్యాంగులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు వీల్‌చైర్ సదుపాయంతో నూతనంగా ఏర్పాటు చేసే ర్యాంపును పరిశీలించారు. అలాగే లడ్డూ కౌంటర్, పార్కింగ్ ప్రాంతాలు, క్యూ లైన్లు, చలువ పందిళ్లు, టెంట్లు, వీఐపీ రోడ్డు, టాయిలెట్స్, శివార్చన స్టేజీ, నూతనంగా ఏర్పాటు చేయనున్న క్యూ లైన్లు, పార్వతీపురం ధర్మశాల రోడ్డుతోపాటు ఆలయ పరిసరాల్లోని వివిధ ప్రాంతాలను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పరిశీలించారు. భీమేశ్వర స్వామి వసతి గృహంలో ఏర్పాటు చేసిన ప్రోటోకాల్ కార్యాలయంలో రూ. 1000 వేద ఆశీర్వచనం, రూ.500 స్పెషల్ కోడె, రూ. 300 స్పెషల్ దర్శనం టికెట్స్ అందుబాటులో ఉన్నట్లు అధికారుల ద్వారా తెలుసుకున్నారు. భీమేశ్వర ఆలయంలో పూజలు అనంతరం శ్రీ భీమేశ్వర స్వామివారిని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పూజల అనంతరం స్వామివారి మండపంలో ఆలయ ఈవో శ్రీమతి ఎల్ రమాదేవి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బీ డీఈలు శాంతయ్య, వరప్రసాద్, ఆలయ డీఈలు రఘునందన్, మైపాల్ రెడ్డి, ఏఈఓలు జయకుమారి, శ్రావణ్ కుమార్, బ్రహ్మం అన్న, శ్రీనివాస్, ఆలయ అర్చకులు, వేద పండితులు మరియు ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



## జగిత్యాల పట్టణ BRS పార్టీ అధ్యక్షునిగా ఆయిల్నేని వెంకటేశ్వర్ రావు నియామకం...

**( గుండేటి రాజు జగిత్యాల జిల్లా స్టాఫ్ రిపోర్టర్, ప్రజాతీర్పు ) ఫిబ్రవరి 3.**

జగిత్యాల కు చెందిన సీనియర్ నాయకుడు, నిస్వార్ధ నాయకుడు అయిల్నేని వెంకటేశ్వర్ రావును జగిత్యాల పట్టణ అధ్యక్షుడిగా జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, ఎమ్మెల్సీ యల్ రమణ, మాజీ జడ్పీ ఛైర్పర్సన్ దావ వసంత సురేష్ ఆధ్వర్యంలో నియమించినట్లు జగిత్యాల జిల్లా బి ఆర్ యస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు తెలిపారు.. ఈ సందర్భంగా వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ నాపై నమ్మకంతో అప్పగించిన పదవిని నిబద్ధతతో చేస్తానని, పార్టీ అభివృద్ధికి పాటుపడుతానని మున్సిపల్ ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషిచేస్తానని వెల్లడించారు.

## కరీంనగర్ వన్ టౌన్ పోలీసుల చొరవ : బాధితురాలికి చేరిన బంగారు ఆభరణాలు, నగదు

ఇన్స్పెక్టర్ రాంచందర్ రావు

**( శరత్ రావు, బ్యూరో: కరీంనగర్, ఫిబ్రవరి 3 )**



కరీంనగర్ వన్ టౌన్ పోలీసులు తమ సమర్థతను మరోసారి నిరూపించారు. అజాగ్రత్త వల్ల పోగొట్టుకున్న సొత్తును సీసీ కెమెరాల సహాయంతో ట్రేస్ చేసి, నిజాయితీ గల ఆటో డ్రైవర్ ద్వారా బాధితురాలికి సురక్షితంగా అందజేశారు.రామడుగు మండలానికి చెందిన బొజ్జ లక్ష్మి (55) అనే మహిళ, ఇల్లందకుంట మండలం జవారిపేట గ్రామంలో బంధువుల ఇంట్లో జరిగే శుభకార్యానికి హాజరయ్యేందుకు కరీంనగర్‌కు వచ్చారు. ఈ క్రమంలో కరీంనగర్ బస్టాండ్ సమీపంలో ఆమె తన పర్సును పొరపాటున పోగొట్టుకున్నారు. పర్సు కనిపించకపోవడంతో వెంటనే వన్ టౌన్ పోలీసులను ఆశ్రయించారు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు తక్షణమే స్పందించి బస్టాండ్ పరిసర ప్రాంతాల్లోని సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించారు. విచారణలో పర్సును ఒక ఆటో డ్రైవర్ తీసుకున్నట్లు గుర్తించి, భగత్ నగర్‌కు చెందిన కోలపూరి జగన్‌గా అతడిని గుర్తించి సంప్రదించారు. పోలీసులు సంప్రదించగానే ఆటో డ్రైవర్ జగన్ స్పందిస్తూ తనకు పర్సు దొరికిన విషయం వాస్తవమేనని అంగీకరించారు. పర్సులో ఉన్న తులంన్నర బంగారు రింగు, మూడు బంగారు గుండ్లు, రూ. 750 నగదును భద్రంగా పోలీసులకు అప్పగించారు. మంగళవారం వన్ టౌన్ ఎస్సై రాజన్న ఆధ్వర్యంలో బస్టాండ్ అవుట్ పోస్ట్ వద్ద బాధితురాలు బొజ్జ లక్ష్మికి సదరు సొత్తును అప్పగించారు. పోగొట్టుకున్న నగలు తిరిగి దక్కడంతో బాధితురాలు పోలీసులకు మరియు నిజాయితీ గల ఆటో డ్రైవర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ జగన్ నిజాయితీని ఎస్సై రాజన్న ప్రత్యేకంగా అభినందించారు.



## మహాశివరాత్రి ఏర్పాట్లు: లడ్డు సత్రంలో విస్తృత పారిశుద్ధ్య చర్యలు

**ప్రజాతీర్పు( కవ్వాల సురేందర్ ప్రతినిధి)**
**వేములవాడ ఫిబ్రవరి 3:**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో రాబోయే మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని విస్తృత ఏర్పాట్లు చేపడుతున్నారు. ఇందులో భాగంగా ఆలయ లడ్డు సత్రంలో ఈరోజు 1500కు పైగా లడ్డు ట్రేలు వేడి నీరు మరియు సర్ఫ్ ఉపయోగించి శుభ్రపరచి పారిశుద్ధ్య చర్యలు నిర్వహించారు. ఈ పనులను ఆలయ లడ్డు సత్రం ఔట్సోర్సింగ్ ఉద్యోగులు చేపట్టగా, పనుల నాణ్యతను సీనియర్ అసిస్టెంట్ బొడుసు మహేష్ కుమార్ ప్రత్యక్షంగా పరిశీలించారు. భక్తులకు పరిశుభ్రమైన ప్రసాదం అందించాలనే లక్ష్యంతో ఈ చర్యలు చేపట్టినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ 15వ వార్డు ఇంచార్జ్ కొంకళ్ళ మణికంఠ బిఆర్ఎస్ గూటికి

**షాద్నగర్,ఫిబ్రవరి3(ప్రజాప్రతినిధి):**



షాద్ నగర్ మున్సిపల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ 15వ వార్డు ఇంచార్జ్ కొంకళ్ళ మణికంఠ బీఆర్ఎస్ పార్టీలో చేరారు.గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్.15వ వార్డు టికెట్ ఆశించి మణికంఠ భంగపడ్డారు.ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీపై ఆగ్రహంతో మణికంఠ బిఆర్ఎస్ గూటికి చేరుకున్నారు.

# బాగా చదవండి బహుమతులు గెలవండి..

**పోస్టర్ ఆవిష్కరణ చేసిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**ప్రజా తీర్పు జగిత్యాల రూరల్ ఫిబ్రవరి 03**




జగిత్యాల జిల్లా తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి నగదు బహుతులు సాధించాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కోరారు. శ్రీరాం లైఫ్ ఇన్సూరెన్స్ వారు ప్రతిభవంతులపై విద్యార్థులను అందించే నగదు బహుమతి పోస్టర్ను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంగళవారం ధర్మపురిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వారు ప్రభుత్వ పాఠశాలల్లో చదుతున్న 10వ తరగతి విద్యార్థులను ప్రోత్సాహించడానికి రూ. 2.2 కోట్ల నగదు బహుమతి అందిస్తున్నారని మంత్రి గారు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు నగదు బహుమతి సాధించే విధంగా ర్యాంకులు సాధించాలని మంత్రి గారు విద్యార్థులకు పిలుపునిచ్చారు. రాష్ట్ర స్థాయిలో స్టేట్ ఫస్ట్ పొందిన విద్యార్థికి రూ. 5 లక్షలు, రెండవ స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ. 3 లక్షలు, ప్రతి జిల్లా టాపర్కు రూ. 2 లక్షలు, రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లోని ప్రతి నియోజకవర్గ టాపర్కు రూ. లక్ష, రాష్ట్రంలోని 612 మండలాలో ప్రథమ స్థానాన్ని పొందిన విద్యార్థులకు రూ. 10వేలచొప్పులన నగదు బహుమతి అందజేస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు మంత్రి గారికి వివరించారు.

# మహాశివరాత్రి జాతర ఏర్పాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్

### భీమేశ్వర ఆలయంలో పూజలు

**ప్రజా తీర్పు వేములవాడ ( కవ్వాల సురేందర్ ప్రతినిధి ) ఫిబ్రవరి 3 :**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో రానున్న మహాశివరాత్రి జాతర ఏర్పాట్లను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా భీమేశ్వర ప్రధాన ఆలయానికి వచ్చే భక్తులు, వృద్ధులు, దివ్యాంగులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు వీల్‌చైర్ సదుపాయంతో నూతనంగా ఏర్పాటు చేసే ర్యాంపును పరిశీలించారు. అలాగే లడ్డూ కౌంటర్, పార్కింగ్ ప్రాంతాలు, క్యూ లైన్లు, చలువ పందిళ్లు, టెంట్లు, వీఐపీ రోడ్డు, టాయిలెట్స్, శివార్చన స్టేజీ, నూతనంగా ఏర్పాటు చేయనున్న క్యూ లైన్లు, పార్వతీపురం ధర్మశాల రోడ్డుతోపాటు ఆలయ పరిసరాల్లోని వివిధ ప్రాంతాలను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పరిశీలించారు. భీమేశ్వర స్వామి వసతి గృహంలో ఏర్పాటు చేసిన ప్రోటోకాల్ కార్యాలయంలో రూ. 1000 వేద ఆశీర్వచనం, రూ.500 స్పెషల్ కోడె, రూ. 300 స్పెషల్ దర్శనం టికెట్స్ అందుబాటులో ఉన్నట్లు అధికారుల ద్వారా తెలుసుకున్నారు.

**భీమేశ్వర ఆలయంలో పూజలు**

అనంతరం శ్రీ భీమేశ్వర స్వామివారిని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పూజల అనంతరం స్వామివారి మండపంలో ఆలయ ఈవో శ్రీమతి ఎల్ రమాదేవి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఆర్ అండ్ బీ డీఈలు శాంతయ్య, వరప్రసాద్, ఆలయ డీఈలు రఘునందన్, మైపాల్ రెడ్డి, ఏఈఓలు జయకుమారి, శ్రావణ్ కుమార్, బ్రహ్మం అన్న, శ్రీనివాస్, ఆలయ అర్చకులు, వేద పండితులు మరియు ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



## మహిళ గర్భాశయం నుంచి 3.7 కేజీల కంతి తొలగింపు.

- కమల హాస్పిటల్ వైద్యులను అభినందించిన డాక్టర్ అశోక్ కుమార్.
- అరుదైన శస్త్ర చికిత్స చేయడంలో కమల హాస్పిటల్ బేష్.

**ప్రజాతీర్పు :మేడిపల్లి /జనవరి 3:**

జిహెచ్ఎంసి బోడుప్పల్ సర్కిల్ పీర్జాదిగూడలో గల కమల హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఆశ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ రాము దాములూరి, డాక్టర్ బి.ఎస్.రావు, డాక్టర్ అశోక్ కుమార్, తదితరులు "ఓపెన్ లేపరేటమి" అనే అరుదైన శస్త్ర చికిత్సను విజయవంతంగా చేశారు. 43 సంవత్సరాల మహిళ సుమారు ఒకటిన్నర సంవత్సరాల నుండి విపరీతమైన కడుపు నొప్పితో బాధపడుతు కమల హాస్పిటల్ సంప్రదించగా ఆ మహిళ గర్భసంచిలో నుండి సుమారు 3.7 కేజీల కంతిని సుమారు 3 గంటల 45 నిమిషాలపాటు శస్త్ర చికిత్స చేసి విజయవంతంగా తొలగించారు. ఈ సందర్భంగా ప్రముఖ జనరల్ కేర్ క్రిటికల్ కేర్ వైద్యులు డాక్టర్ కె అశోక్ కుమార్ మాట్లాడుతూ మహిళలలో గర్భాశయంలో అండాల నుండి ఇలాంటి కంతులు అరుదుగా ఉద్భవిస్తాయని, వీటి వల్ల ఆ మహిళలు తీవ్రమైన నీరసం, విపరీతమైన నొప్పితో బాధపడతారని, ఇలాంటి శస్త్ర చికిత్సలు చేయడం కమల హాస్పిటల్ ఆధ్వర్యంలో ఇది 6వ సారి అని, గతంలో కూడా 5.5 కేజీలు,4 కేజీల కంతులను విజయవంతంగా తొలగించామని సదరు మహిళ ప్రస్తుతం ఆరోగ్యంగా ఉందని అన్నారు. మహిళలు తమ ఆరోగ్య విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని, శరీరంలో ఎలాంటి మార్పులు కనిపించిన తక్షణమే వైద్యులను సంప్రదించాలని, పౌష్టికాహారాన్ని తీసుకుంటూ, తరచుగా వైద్య పరీక్షలు చేయించుకోవడం వల్ల ఇలాంటి వ్యాధులకు దూరంగా ఉండొచ్చని ఆయన సూచించారు. ఈ అరుదైన శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించిన కమల హాస్పిటల్ వైద్య బృందానికి ఇతర సిబ్బందికి డాక్టర్ అశోక్ కుమార్ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ఎన్నికల ప్రచార ఖర్చులు పకడ్బందీగా నమోదు చేయాలి

### జిల్లా మున్సిపల్ ఎన్నికల వ్యయ పరిశీలకులు రాజ్ కుమార్

**ప్రజాతీర్పు( కవ్వాలా సురేందర్ ప్రతినిధి) వేములవాడ, ఫిబ్రవరి - 03**



మున్సిపల్ ఎన్నికలను నేపథ్యంలో సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల పరిధిలో ఎన్నికల వ్యయాలపై పకడ్బందీగా పర్యవేక్షణ చేపట్టాలని వ్యయ పరిశీలకులు రాజ్ కుమార్ ఆదేశించారు. మంగళవారం ఆయన సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలను సందర్శించి, ఎన్నికల అధికారులు, సహాయ వ్యయ పరిశీలకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యర్థుల ఎన్నికల వ్యయాల నమోదు, లెక్కల నిర్వహణ, రోజువారీ వ్యయ నివేదికల సమర్పణ విధానం వంటి అంశాలపై సవివరంగా చర్చించారు. ఎన్నికల సమయంలో అభ్యర్థులు ఖర్చును నిబంధనల ప్రకారం నమోదు చేయాలని, వ్యయ రిజిస్టర్లు రోజువారీగా అప్డేట్ చేయాలని ఆయన సూచించారు. ప్రచార కార్యక్రమాలు, వాహనాల వినియోగం, ప్రచార సామగ్రి, సభలు, సమావేశాలు తదితర ఖర్చులపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ఫ్లయింగ్ స్క్వాడ్లు, స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్స్ సమన్వయంతో పనిచేసి అక్రమ ఖర్చులు, అనుమానాస్పద లావాదేవీలను గుర్తించాలని తెలిపారు. అభ్యర్థులకు ఎన్నికల వ్యయాలపై పూర్తి అవగాహన కల్పించడంతో పాటు, వారు సమయానికి ఖర్చుల వివరాలను సమర్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శిక్షణలో నోడల్ అధికారులు నవీన్ కుమార్, భారతి పాల్గొన్నారు.

## వేములవాడ మున్సిపల్ ఎన్నికలు

- 28 వార్డులకు బీఆర్ఎస్ అభ్యర్థులు ఖరారు
- రిటర్నింగ్ అధికారికి బీ-ఫారాల సమర్పణ

**ప్రజా తీర్పు వేములవాడ (కవ్వాల సురేందర్ ప్రతినిధి) ఫిబ్రవరి 3 :**




వేములవాడ పురపాలక సంఘం ఎన్నికల బరిలో నిలిచే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల జాబితా ఖరారైంది. నియోజకవర్గ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు 28 వార్డులకు సంబంధించిన అభ్యర్థులను అధికారికంగా ప్రకటించారు. అభ్యర్థుల ప్రకటన అనంతరం పార్టీ ముఖ్య నేతలు మున్సిపల్ కార్యాలయానికి వెళ్లి ఎన్నికల అధికారులకు బీ-ఫారాలను అందజేశారు. మున్సిపల్ ఎలక్షన్ కోఆర్డినేటర్ గూడూరి ప్రవీణ్ ఆధ్వర్యంలో పార్టీ సీనియర్ నాయకులు పొలాస నరేందర్, మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, మాజీ కౌన్సిలర్లు మారం కుమార్, సిరిగిరి రామచంద్రం, అఖిలేష్ కలిసి ఈ ఫారాలను సమర్పించారు. వార్డుల వారీగా పక్కా వ్యూహంతో సమర్థులైన అభ్యర్థులను బరిలోకి దించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. బీ-ఫారాల సమర్పణతో వేములవాడలో ఎన్నికల సందడి ఒక్కసారిగా పెరిగింది.

## రెండు విమానాల రెక్కలు ఢీ.. ముంబైలో ఘటన

ముంబై విమానాశ్రయంలో మంగళవారం ఎయిరిండియా జెట్, ఇండిగో విమానానికి చెందిన రెక్కలు పరస్పరం ఢీకొన్నాయి. రెండు విమానాల రెక్కల చివర్లు తగులుతూ వెళ్లినపుడు ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనను రెండు ఎయిర్‌లైన్స్ ధ్రువీకరించాయి. అదృష్టవశాత్తు ఈ ప్రమాదంలో ఎవరూ గాయపడలేదు. కోయంబత్తూరు వెళ్లవలసిన ఏఐ12732 టేకాఫ్‌కు ముందు ట్యాక్సీవేపై ఉన్న మరోఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానానికి చేరువలో వచ్చిందని, రెండు విమానాల రెక్కల అంచులు పరస్పరం తాకాయని ఎయిరిండియా తెలిపింది.

# షాద్ నగర్ మున్సిపల్ పీఠం మనదే

- సర్వేలన్నీ అనుకూలంగా ఉన్నాయి
- చేసిన అభివృద్ధిని ప్రజలకు చూపండి
- కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టండి
- పార్టీ శ్రేణులకు మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ దిశా నిర్దేశం
- పార్టీ అభ్యర్థులకు గెలుపుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపు

**షాద్ నగర్,ఫిబ్రవరి3(ప్రజా తీర్పు ప్రతినిధి):**



షాద్ నగర్ మున్సిపాలిటీ కైవసం చేసుకుంటామని,అందుకు పార్టీ శ్రేణులు తీవ్రంగా శ్రమించి అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ స్థానిక నేతలకు సూచించారు.మంగళవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ అభ్యర్థులకు బీఫాంలో అందజేసిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు.గత బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ఓట్లు అభ్యర్థించాలని కోరారు.పార్టీల సర్వేలన్నీ మనకు అనుకూలంగా ఉన్నాయని,కచ్చితంగా బీఆర్ఎస్ అభ్యర్థులు గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని చెప్పారు.పార్టీ నాయకత్వం బలంగా ఉందని, అన్ని విధాలుగా అండగా ఉంటామని చెప్పారు.కేసీఆర్ పాలనలో ప్రజలకు అందిన సంక్షేమ పథకాలు మన అభ్యర్థులను గెలిపిస్తాయని, అందుకు అనుగుణంగా పార్టీ శ్రేణులు పూర్తిస్థాయిలో పనిచేసే అభ్యర్థుల గెలుపులో ప్రముఖ పాత్ర పోషించాలని ఆకాంక్షించారు.మున్సిపాలిటీ అభివృద్ధి కోసం వందల కోట్ల నిధులను వెచ్చించామని,ప్రతి ఇంటికి మంచినీళ్లను అందించడంతోపాటు పారిశుధ్య నిర్వహణను ఆదర్శవంతంగా తీర్చిదిద్దామని గుర్తు చేశారు.అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని విషయాన్ని ప్రజలకు వివరించాలని,ప్రతి ఓటర్ ను కలిసి బీఆర్ఎస్ పాలనను గుర్తుచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్,మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్,ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్ అభ్యర్థులు పాల్గొన్నారు.



## బిఎంఎస్ జాతీయ మహా సభలను విజవంతం చేయండి

### బిఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ ఫిబ్రవరి 3)**

ఒడిస్సా రాష్ట్రం పూరిలో ఈనెల 6 నుండి 8 వరకు జర గే బిఎంఎస్ జాతీయ మహా సభలను విజవంతం చేయాలని బిఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్ పిలుపునిచ్చారు. కరీంనగర్ లో బిఎంఎస్ఆర్పి కార్యాలయం లో సోమవారం ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథి గా హాజరైన పప్పుల సురేష్ మాట్లాడుతూ భారతీయ మజ్దూర్ సంఘ్ జాతీయ మహా సభలను విజవంతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. దేశ నలు మూలల నుండి 2500 మంది ప్రతినిధులు , వివిధ దేశాల నుండి విదేశీ ప్రతినిధులు హాజరుకానున్నారని తెలిపారు. బిఎంఎస్ ప్రపంచంలో అతి పెద్ద స్వతంత్ర కార్మిక సంఘం కాబట్టి కార్మికుల శ్రేయస్సు కోసం మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా కార్మికుల సంస్కరణల గురించి పలు చర్చలు జరిపి తీర్మాణాలు చేసే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎంఎస్ జిల్లా అధ్యక్షులు పసుల శ్రవణ్, నాయకులు ఆముదుర్తి రవి శ్రీనివాస్ రంజిత్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం భారతీయ మెడికల్ అండ్ సేల్స్ రిప్రెసెంటేటివ్స్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా కన్వీనర్ గా బొప్పరాతి రవితేజను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రవితేజ మాట్లాడుతూ మెడికల్ రిప్రెసెంటేటివ్స్ సమస్యల సాధన కోసం కృషి చేస్తానన్నారు. నా ఎన్నిక కు సహకరించిన బిఎంఎస్ నాయకులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు.



## ఇంటర్ ప్రాక్టికల్స్ ప్రశాంతంగా జరగాలి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్, ఫిబ్రవరి 03 ( ప్రజా తీర్పు) :**

ఇంటర్ ప్రాక్టికల్స్ ప్రశాంతంగా జరగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఇంటర్ విద్యాధికారులకు సూచించారు. మంగళవారం కూల్చారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్ ప్రాక్టికల్స్ను పరిశీలించారు.

ల్యాబ్ రూముల్ని, ల్యాబ్ మెటీరియల్ పరిశీలించి, ప్రాక్టికల్స్ ఏ విధంగా జరుగుతున్నాయి అని విద్యార్థులను ఆరా తీశారు. విద్యార్థుల రికార్డులను,సీసీ కెమెరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. ఇంటర్ విద్యార్థులు ప్రాక్టికల్స్ ని ప్రశాంతంగా చేసుకొని, ఆర్ట్స్ గ్రూప్ విద్యార్థులు స్పెషల్ క్లాసులు అటెండ్ కావాలన్నారు. ఈ నెల 10 వ తేదీ వరకు జరగనున్న ప్రాక్టికల్స్ ని ప్రశాంతంగా జరగాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్ విద్యాధికారి మాధవి, చీప్ సూపర్డెంట్ నవీన్, కళాశాల అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.



## మున్సిపల్ ఎన్నికల్లో ప్రలోభావాలకు తావు లేదు

- మున్సిపల్ సాధారణ ఎన్నికల పరిశీలకులు రవి కిరణ్

**మెదక్, ఫిబ్రవరి 03 ( ప్రజా తీర్పు):**

మున్సిపల్ ఎన్నికల్లో వార్డు కౌన్సిలర్ ఎన్నికల్లో ఎలాంటి ప్రభావాలకు తావు లేదని మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకు రవి కిరణ్ అన్నారు. మంగళవారం మెదక్ మున్సిపల్ కార్యాలయంలో ఆర్డీవోలు ,మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల అధికారులతో సమావేశం నిర్వహించారు. వెస్లీ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ.. పోటీ చేస్తున్న అభ్యర్థులు ఎలాంటి ప్రలోభాలకు తావు లేకుండా, నిష్పక్షపాతంగా, ప్రజాస్వామ్యబద్ధంగా, ఎన్నిక జరగాలని, ఎవరైనా బలవంతంగా ప్రలోభాలు చేసిన, బెదిరించిన, చట్టరీత్యా చర్యలు తప్పవని తెలిపారు. ఎన్నికల సంఘం నియమాలను అనుసరించే గుర్తుల కేటాయింపు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## నెలల తరబడి తీర్పుల వాయిదానా.. హైకోర్టులపై సుప్రీం అసహనం

నెలల తరబడి తీర్పులను రిజర్వ్‌లో పెట్టడంపై హైకోర్టులపై సుప్రీం కోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. హైకోర్టులు తీర్పులను వెలువరించకుండా నెలల తరబడి రిజర్వ్‌లో ఉంచే పద్ధతి 'గుర్తించదగ్గ వ్యాధి' అని.. దాన్ని నిర్మూలించాలని వ్యాఖ్యానించింది. 'న్యాయమూర్తులు రెండు రకాలుగా ఉంటారు. ఒకరు కష్టపడే న్యాయమూర్తి. చాలా కేసులు విచారించి, తీర్పులు రిజర్వ్ చేసి, తమ సామర్థ్యం మేరకు తీర్పులు ప్రకటిస్తారు. మరో కొందరు జడ్జిలు వైపు మాత్రం తీర్పులను వెలువరించరు.' అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. 'మేం ఎవరినీ వ్యక్తిగతంగా ఎత్తి చూపడం లేదు. ఇది న్యాయ వ్యవస్థ ముందున్న సవాల్. ఇది గుర్తించదగ్గ వ్యాధి. దీనికి చికిత్స చేసి పూర్తిగా నిర్మూలించాల్సి ఉంది. ఇది మరింత వ్యాపించడానికి ఎలాంటి అవకాశం ఇవ్వకూడదు' అని బెంచ్ వ్యాఖ్యానించింది. ఒక కేసును విచారించిన జార్ఖండ్ హైకోర్టు.. కేసును కొట్టివేస్తున్నట్టు గత ఏడాది డిసెంబర్ 4న మౌఖికంగా ప్రకటించినప్పటికీ తీర్పును అధికారికంగా అప్‌లోడ్ చేయకపోవడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన కేసును విచారించిన సుప్రీం కోర్టు పై వ్యాఖ్యలు చేసింది.



## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యకు మౌలిక వసతుల కల్పనకు సంపూర్ణ సహకారం

- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**ప్రజాతీర్పు ప్రతినిధి, రామడుగు/గంగాధర ఫిబ్రవరి03**

తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం అన్నారు. గంగాధర మండలం బూరుగుపల్లి గ్రామ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధి హామీ నిధులు రూ.8 లక్షల వ్యయంతో నిర్మించిన టాయిలెట్లను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభించారు. అలాగే గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం సహకారంతో పాఠశాలలో ఏర్పాటు చేసిన లైబ్రరీని ఆయనతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ, విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పాఠశాలలో డైనింగ్ హాల్‌తో పాటు అదనపు తరగతి గదుల నిర్మాణానికి అవసరమైన నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని పేర్కొన్నారు. చొప్పదండి నియోజకవర్గంలోని కొత్త పాఠశాలల అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తామని తెలిపారు. బూరుగుపల్లి ప్రభుత్వ పాఠశాలలో లైబ్రరీ ఏర్పాటుకు సహకరించిన గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశంను ఎమ్మెల్యే ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, స్థానిక సర్పంచ్ దూలం కల్యాణ్, తహసీల్దార్ అంబటి రజిత, ఎండిఓ దామ్ రాము, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ముద్దం నగేష్, ఉపసర్పంచ్ తిరుపతి, సాగి అజయ్ రావు, దూలం శ్రీనివాస్, దూలం అంజయ్య, బుర్గ గంగన్నతో పాటు పలువురు నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



## కొత్వాల్ గూడ ఎల్లమ్మ తల్లికి చీర సారే నైవేద్యంగా సమర్పించిన త్రినేత్ర ఫౌండేషన్ చైర్మన్ మాడపతి పరమేశ్వరి నరేందర్.

**రాజేంద్రనగర్,ఫిబ్రవరి03(ప్రజా తీర్పు ప్రతినిధి):**

కొత్వాల్ గూడ గ్రామంలో ఎల్లమ్మ తల్లికి ప్రత్యేకంగా బోనాల పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించిన్న దానికి అమ్మవారికి చీర సారే నైవేద్యంగా సమర్పించడం జరిగిందని త్రినేత్ర ఫౌండేషన్ చైర్మన్ మడపతి పరమేశ్వరి నరేందర్ తెలిపారు.అంతేకాకుండా బోనాలు సమర్పించిన మహిళా మణులకు ప్రత్యేకంగా పసుపు బొట్టు ఇచ్చి ఆశీర్వాదం పొందడం జరిగిందన్నారు.ఎల్లమ్మ తల్లి కొత్వాల్ గూడ డివిజన్ గ్రామం ప్రజలందరికీ ఎల్లవేళలా సుభిక్షంగా చూడాలని ఆమె వారిని ప్రార్థించడం జరిగిందన్నారు.



## మున్సిపాలిటీ పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అదనపు ఎస్పీ మహేందర్

**మెదక్,ఫిబ్రవరి 03 ( ప్రజా తీర్పు):**

మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో మెదక్ మున్సిపాలిటీ పరిధిలోని అవుసులపల్లి, ఔరంగాబాద్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేయనున్న భద్రతా ఏర్పాట్లపై సంబంధిత ఎస్‌హెచ్‌ఓలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా, సజావుగా జరిగేలా అవసరమైన భద్రతా చర్యలను కట్టుదిట్టంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాల పరిధిలో 100 మీటర్ల నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ప్రజలు తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకోవాలని అదనపు ఎస్పీ సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా పూర్తి అప్రమత్తతతో విధులు నిర్వర్తించేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అదనపు ఎస్పీ వెంట మెదక్ రూరల్ ఎస్సై లింగం, హవెలిఘనపూర్ ఎస్సై సత్యనారాయణ, ఏఎస్సై విట్టల్, సిబ్బంది ఉన్నారు.

## పాలమూరు నుంచే జాతీయ అధ్యక్షుడి తెలంగాణ తొలి పర్యటన

**రాజేంద్ర నగర్,ఫిబ్రవరి3(ప్రజా తీర్పు ప్రతినిధి):**



భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ తెలంగాణ రాష్ట్రంలో తొలి పర్యటనగా పాలమూరు జిల్లాకు రానున్న నేపథ్యంలో ఏర్పాట్లపై కీలక చర్చ జరిగింది.నేడు జరిగే ఈ పర్యటన ఏర్పాట్ల విషయమై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావుతో బీజేపీ నాయకుడు శ్రీధర్ యాదవ్ సమావేశమై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షుడి పర్యటన షెడ్యూల్,సభల నిర్వహణ,కార్యకర్తల సమన్వయం,భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలపై సమగ్రంగా చర్చించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.పాలమూరు జిల్లా నుంచి ప్రారంభమయ్యే ఈ పర్యటనను చారిత్రాత్మకంగా విజయవంతం చేయాలనే లక్ష్యంతో పార్టీ శ్రేణులు సమన్వయంతో పని చేయాలని నాయకులు నిర్ణయించినట్లు వెల్లడించారు.తెలంగాణలో బీజేపీ బలోపేతానికి ఈ పర్యటన కీలకమని,ప్రజల్లో పార్టీ విధానాలను మరింత బలంగా తీసుకెళ్లేందుకు ఈ పర్యటన దోహదపడుతుందని నాయకులు అభిప్రాయపడ్డారు. జాతీయ అధ్యక్షుడి పర్యటనను విజయవంతం చేయడానికి అన్ని ఏర్పాట్లు పక్కాగా చేపట్టాలని పార్టీ శ్రేణులకు సూచనలు ఇచ్చినట్లు సమాచారం.

# కనబడ్డ జాగాలన్నీ కబ్జా చేశారు

- కమీషన్లు దండుకుని కేంద్ర నిధులను డైవర్ట్ చేశారు
- మళ్లీ బీఆర్ఎస్ ను గెలిపిస్తే మీ ఇండ్లను కూడా కబ్జా చేస్తారు
- కాంగ్రెస్, బీఆర్ఎస్ లపై నిప్పులు చెరిగిన కేంద్ర మంత్రి బండి సంజయ్

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ ఫిబ్రవరి 3)**



బీఆర్ఎస్ అంటే భూ రాక్షసుల పార్టీ అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అభివర్ణించారు. 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో కనబడ్డ జాగాలన్నీ కబ్జా చేసి దోచుకుతిన్నారని మండిపడ్డారు. కరీంనగర్ లో భూకబ్జాలు చేసి ప్రజలను అరిగోస పెట్టిన 46 మంది బీఆర్ఎస్ నాయకులను జైలుకు పంపించిన విషయాన్ని గుర్తు చేశారు. పొరపాటున బీఆర్ఎస్ ను గెలిపిస్తే మీ ఇండ్లను కూడా కబ్జా చేసి పుస్తెల తాడును కూడా దోచుకుంటారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వద్ద నయాపైసా లేదని, నన్ను కోసినా డబ్బులు రావని సాక్షాత్తు సీఎం రేవంత్ రెడ్డే చెప్పారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ను గెలిపిస్తే మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల అభివృద్ధికి నిధులు ఎక్కడి నుండి తెస్తారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 6 గ్యారంటీలను అమలు చేయకుండా నిలువునా మోసం చేసిన కాంగ్రెస్ నేతలు ఓట్ల కోసం వస్తే నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.మంగళవారం కరీంనగర్ లోని కోతిరాంపూర్ చౌరస్తాలో నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో పాల్గొన్నారు. మాజీ మేయర్ సునీల్ రావుతోపాటు 9, 39, 40 డివిజన్ల అభ్యర్థులు బండారు గాయత్రి, పసుపులేటి శివానందం, కాసర్ల లక్ష్మీ నర్సవ్వ హాజరయ్యారు. ఈ మూడు డివిజన్ల అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై నిప్పులు చెరిగారు. కరీంనగర్ అభివృద్ధి కోసం రూ.1500 కోట్లు తీసుకొచ్చిన. నేను ఏం అభివృద్ధి చేశాను? ఏయే పనులు చేశానో ఆ వివరాలతో బుక్ లెట్ కొట్టించి ఇంటింటికీ పంపుతున్నా... ఈ బుక్ లో ఉన్న వివరాలు తప్పయితే నాపై కేసు పెట్టుకోవచ్చని సవాల్ చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ నిజంగా నిధులు ఖర్చు చేసి అభివృద్ధి చేస్తే ఎందుకు ఆ వివరాలను బయటపెట్టడం లేదని నిలదీశారు. మనం నిలబడ్డ ఈ రోడ్డు, పైన కల్పించే లైట్ల పైసలన్నీ స్మార్ట్ సిటీ నిధులతో వేసినవే. అంబేద్కర్ స్టేడియం నుంచి గణేష్ నగర్ రోడ్డు దాకా అప్పుడెట్ల ఉండేదో, ఇప్పుడెట్లా ఉందో ఒక్కసారి యాది జేసుకోండి అన్నారు. ఒకప్పుడు ముంపు ప్రాంతంగా ఉన్న అల్కాపురి కాలనీ ఇప్పుడు మినీ బంజరా హిల్స్ లెక్క ఎట్లా మారింది? వీధుల్లో సీసీ రోడ్డు డ్రైనేజీ వ్యవస్థ ఎట్లా మెరుగైంది? ఇటువైపు పెద్దపోచమ్మ టెంపుల్ రోడ్డు కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఇచ్చిన స్మార్ట్ సిటీ నిధులే కారణం. మీ అందరి ఆశీర్వాదంతో కరీంనగర్ కార్పొరేషన్ లో బిజెపి అధికారంలోకి రాగానే మొదటగా ఈ పెండింగ్ పనులు పూర్తి చేయిస్తాం అని మంత్రి సంజయ్ పేర్కొన్నారు. డంపింగ్ యార్డ్ దుస్థితికి మొదటి దోషి బీఆర్ఎస్సే. డంపింగ్ యార్డ్ ను అక్కడ నుంచి తొలగించాలని మీ తరపున కొట్లాడినం. ఆనాటి సీఎంకు కూడా లేఖలు రాసిన. కానీ పట్టించుకోలే. మీరు నన్ను రెండోసారి గెలిపించినంక కేంద్ర పట్టాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్ ను కరీంనగర్ తీసుకొచ్చి వచ్చినం. 50 కోట్ల నిధులు వచ్చినయ్. స్మార్ట్ సిటీలో అక్కడ ఉన్న చెత్తను అప్పటికప్పుడు బయోమైనింగ్ చేసినందుకు 18 కోట్లు కూడా కేంద్ర నిధులు రడీగా ఉన్నయని అన్నారు.టెండర్ పని కూడా పూర్తయింది. కరీంనగర్ మేయర్ పీఠాన్ని బిజెపికి అప్పగించిన వెంటనే డంపింగ్ యార్డ్ సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ అంటే భూ రాక్షసుల పార్టీ. 10 ఏళ్లు అధికారంలో ఉన్నంత కాలం కరీంనగర్ తో పాటు కరీంనగర్ చుట్టుపక్కల కనబడ్డ భూములన్నీ కబ్జాలు చేసి ఎట్లా ఆగమాగం చేసారో మీ అందరికీ తెలుసు. ఇక్కడ బీఆర్ఎస్ కార్పొరేటర్ లు కొందరు అందిన కాడికి భూమిని స్వాహా చేసి.. తప్పుడు పత్రాలు సృష్టించి పేదల పొట్టన కొట్టారు. నేనే వాళ్లందరినీ జైలుకు పంపిన. పొరపాటున ఈసారి కూడా బీఆర్ఎస్ వాళ్లకు ఓటు వేశారో.... మీ ఇంట్లపడి దోచుకుంటరు. మీ పుస్తెల తాళ్లు కూడా కొట్టకపోతరు. ఈడ నిలబడి ఉన్న మీ రెండు అడుగుల జాగ కూడా మాదే అంటారు. వాళ్లను ఇంకా నమ్ముకుంటే ...మీ ఇల్లును కూడా అమ్ముకుంటారు అని హెచ్చరించారు. భూ రాక్షసుల సమితికి రెండే లక్ష్యాలు. ఎవరి పొట్ట కొట్టాలి. ఎట్లా పైసలు సంపాదించాలి. ఈ రెండే వాళ్ళ నినాదాలు. అందుకోసమే.. ఓట్లప్పుడు మీకు దండాలు పెడతారు. తర్వాత మీ జీవితాలతో ఆటలాడుకుంటారు. ఈ భూ రాక్షసుల మీద పోలీస్ స్టేషన్లలో 2 వేల 600 కుపైగా ఫిర్యాదులు అందాయంటే వీళ్ళ అరాచకాలు ఏ విధంగా సాగాయో గుర్తించండి. పొరపాటున ఇట్లాంటోళ్లను పాపం పోనీలే జాలి చూపి ఓట్లేస్తే... మనకు పాపం తగులుతది. అందుకే.. ఈ ఒక్క సారి ఆలోచించి నిర్ణయం తీసుకోండి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వం వద్ద పైసల్లేవు. 6 గ్యారంటీలను అమలు చేయడం లేదు. నన్ను కోసినా నయాపైసా లేదని సాక్షాత్తు సీఎం రేవంత్ రెడ్డే చెప్పిండు. మరి కాంగ్రెస్ ను గెలిపిస్తే.. కరీంనగర్ అభివృద్ధికి ఎక్కడి నుండి తీసుకొస్తారు? దొంగ నోట్లు ఏమైనా ముద్రిస్తారా?... పెండింగ్ లో ఉన్న పనులన్నీ పూర్తి కావాలంటే ఏం చేస్తారు? బీజేపీని గెలిపించి మేయర్ పీఠం అప్పగిస్తే.... కరీంనగర్ కు ఎన్ని వందల కోట్లు అయినా నేనిస్తానని ప్రధాని మోదీ చెప్పారు. ఇప్పటి వరకు వచ్చిన పైసలన్నీ కేంద్రం ఇచ్చినవే. పువ్వు గుర్తుకు ఓటేసి గెలిపిస్తే కార్పొరేటర్లను ఢిల్లీ తీసుకెళ్లి మోదీని కలిసి పైసలు తీసుకొచ్చే బాధ్యత నాది... ఇగ బీఆర్ఎస్ కు ఓట్లేస్తే డ్రైనేజీలో వేసినట్లే... ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలను నిలదీయండి. భూకబ్జాలతో ప్రజలను అరిగోస పెట్టిన బీఆర్ఎస్ ను, దొంగ హామీలతో నిలువునా మోసం చేసిన కాంగ్రెస్ ను నిలదీయండి అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులను చిత్తుగా ఓడించాలని మంత్రి సంజయ్ పిలుపునిచ్చారు. 11 ఏళ్ల మోదీ అభివృద్ధికి, 10 ఏళ్ల బీఆర్ఎస్ అవినీతికి మధ్య జరుగుతున్న ఎన్నికల యుద్ధమిది. రెండేళ్ల పాలనలో చిల్లి గవ్వ కూడా ఇవ్వని కాంగ్రెస్ కు, రెండేళ్లలో అభివృద్ధి పనుల కోసం వందల కోట్లు కేటాయించిన బీజేపీకి మధ్య జరుగుతున్న యుద్ధమిది. కరీంనగర్ అభివృద్ధి కోసం నిధులు తెచ్చి యుద్ధం చేసే బీజేపీకి కత్తి ఇస్తారా? డాంబికాలు చెప్పి మోసం చేసే కాంగ్రెస్, బీఆర్ఎస్ కు పట్టం కడతారా?ఆలోచించాలని సంజయ్ కోరారు.

# తాజా నయవంచన రాజకీయాలు

- మరోసారి కాంగ్రెస్ పార్టీ ముదిరాజులకు అన్యాయం.
- కొంకళ్ల చెన్నయ్యకు మొండి చెయ్యి..
- నియోజకవర్గంలో ముదిరాజులకు ఎందుకింత అలుసు?

**షాద్ నగర్,ఫిబ్రవరి 3(ప్రజా తీర్పు ప్రతినిధి):**



షాద్ నగర్ లో మరోసారి నయవంచన రాజకీయాలు బయటపడ్డాయి.ఇంతకుముందు అనుకున్నట్లే ఎన్నో ఏళ్లుగా పార్టీలో ఉండి అహర్నిశలు కృషి చేయడం,ప్రజల కోసం పార్టీ కోసం పోరాటం చేసిన నాయకులకు చివరికి మొండి తెడ్డు చూపించారు పార్టీ పాలకులు..ఇప్పుడే కాదు నాటి నుంచి నేటి వరకు కూడా నియోజకవర్గంతో పాటు తెలంగాణలో వ్యాప్తంగా ముదిరాజులకు అడుగడుగునా అన్యాయం జరుగుతునే ఉంది.ప్రస్తుతం షాద్ నగర్ మున్సిపాలిటీలో కూడా అదే జరిగింది.ఇక వివరాల్లోకి వెళ్తే.షాద్ నగర్ పట్టణం పటేల్ రోడ్డుకు చెందిన కొంకళ్ల చెన్నయ్య ముదిరాజ్ కు మున్సిపల్ ఎన్నికల్లో ఎట్టకేలకు అధికార పార్టీ మొండి చెయ్యి చూపించి,మరోసారి నిరాశలో ముంచారు పాలకులు...2వ వార్డు నుంచి భి ఫామ్ ఇస్తారని ఆశించి భంగపడ్డారు చెన్నయ్య..నామినేషన్ వేసిన కొంకళ్ల చెన్నయ్యను కాదని వేరే వ్యక్తికి భి ఫామ్ ఇవ్వడం పట్ల అటు అభ్యర్థి కుటుంబ సభ్యులు ఇటు అభిమానులు, కార్యకర్తలు, పట్టణ ప్రజలు పాలకుల తీరుపై దుమ్మెత్తి పోస్తున్నారు. కుటుంబాన్ని కాదని నాటి నుంచి నేటి వరకు కాంగ్రెస్ పార్టీలో ఉండి ప్రస్తుతం గెలిచిన ఎమ్మెల్యేకు ఎల్లప్పుడూ వెన్నంటి ఉన్నా చెన్నయ్యకు తీరా వెన్నుపోటు పొడవడం పై ఆగ్రహ జ్వాలాలు మిన్నంటాయి.ఏదైనమైనా పార్టీ కోసం అహర్నిశలు పోరాటం చేసిన ఇలాంటి నాయకులకు అన్యాయం చేయడం నిజంగా అన్యాయమే...చెన్నయ్య నెక్స్ట్ స్టెప్ ఎలా ఉంటుందో చూడాలి?.

# మెదక్ బిఆర్ఎస్ అభ్యర్థుల జాబితా

**మెదక్, ఫిబ్రవరి 03 ( ప్రజా తీర్పు ):**

మెదక్ మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు 31 వార్డులకు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ఖరారు చేసింది.మంగళవారం మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి, మాజీ ఎమ్మెల్సీ ఫారూక్ హుసేన్ పార్టీ అభ్యర్థుల తరపున అధికారులకు బీఫాంలను మున్సిపల్ కార్యాలయంలో అధికారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని కులాలకు ప్రాధాన్యతనిస్తూ టిక్కెట్లు కేటాయించినట్లు వివరించారు.మున్నూరు కాపు , ముస్లింలకు 4, ముదిరాజ్, ఎస్సీ ( మాదిగ) లకు 3, లింగాయత్, గౌడ్స్ , వంజరి కులస్తులకు 2 చొప్పున టికెట్లు కేటాయించినట్లు తెలిపారు. వీరితోపాటు ఎస్సీ (మాల), పూసల, యాదవ్, బుడగ జంగం, ఎరుకల, ఆర్య క్షత్రియ, కుంచెఎరుకల, క్రిస్టియన్, చాకలి, పద్మశాలి,మేర కులస్తులకు



ఒకటి చొప్పున టికెట్లు బి ఫామ్ లు అందజేసినట్లు పేర్కొన్నారు. ఆయన వెంట మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ల.మల్లికార్జున్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి,మాజీ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు యం. లావణ్య రెడ్డి తదితరులు ఉన్నారు.



## వేసవిలో తాగునీటి కొరత లేకుండా చర్యలు

- ముందస్తు ప్రణాళికతో నీటి సరఫరా పర్యవేక్షణ
- ఇంచార్జ్ ఎంపీడీవో శ్రవణ్ కుమార్

**ప్రజాతీర్పు ప్రతినిధి, ఫిబ్రవరి 03 రామడుగు**

వేసవికాలంలో గ్రామాల్లో తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఇంచార్జ్ ఎంపీడీవో శ్రవణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. మండలంలోని షానగర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గ్రామంలోని చేతిపంపులు, కరెంటు మోటార్లు, మంచినీటి బావులు, వాటర్ ట్యాంకులు, మిషన్ భగీరథ ద్వారా అందుతున్న నీటి సరఫరా వివరాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. వేసవికాలంలో నీటి లభ్యతపై పూర్తి వివరాలు సిద్ధం చేసుకొని, గ్రామపంచాయతీ పాలకవర్గం, సిబ్బంది సమన్వయంతో పనిచేసి ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా చూడాలన్నారు. సమావేశం అనంతరం గ్రామంలోని మంచినీటి బావులు, చేతిపంపులు, వాటర్ ట్యాంకులను అధికారులు పరిశీలించారు. అవసరమైన చోట తక్షణ మరమ్మతులు చేపట్టాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. సర్పంచ్ గునుకొండ శైలజ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ గ్రిడ్ డీఈ సందీప్, ఏఈ అజీమ్ ఉద్దీన్, ఆర్ డబ్ల్యూఎస్ ప్రకాష్, ఉప సర్పంచ్ చిరుత అంజయ్య, మాజీ సర్పంచ్ గునుకొండ అశోక్, పంచాయతీ కార్యదర్శి మధుసూదన్, వార్డు సభ్యులు పర్లపల్లి నరేష్, సైండ్ల స్వప్న, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# 30 ఏళ్ల సేవకు అవమానం

- నిబద్ధతకు విలువ లేదంటూ బీజేపీకి షాక్
- పార్టీకి రాజీనామా చేసిన బేతి మహేందర్ రెడ్డి

**ప్రజాతీర్పు ప్రత్యేక ప్రతినిధి, కరీంనగర్, ఫిబ్రవరి 3**

భారతీయ జనతా పార్టీ (బీజేపీ)లో నిబద్ధతకు విలువ లేకుండా పోయిందంటూ, పార్టీకి చెందిన సీనియర్ కార్యకర్త భేతి మహేందర్ రెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ మంగళవారం పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. 30 సంవత్సరాలుగా పార్టీతో అనుబంధం కొనసాగించిన తనను పక్కన పెట్టి, ఇటీవల పార్టీకి ఫిరాయించి వచ్చిన వారికి టికెట్లు కేటాయించడం తీవ్ర అన్యాయమని ఆయన ఆరోపించారు. వారం రోజుల క్రితం 24వ డివిజన్ నుంచి పోటీ చేసేందుకు పార్టీ టికెట్ ఆశించి నామినేషన్ వేశానని భేతి మహేందర్ రెడ్డి వెల్లడించారు.



అయితే తనలాంటి నిబద్ధ కార్యకర్తను కాదని, వారం రోజుల క్రితం పార్టీలో చేరిన ఫిరాయింపుదారుడి అభ్యర్థిత్వాన్ని పార్టీ ఖరారు చేయడం బాధ కలిగించిందన్నారు. పార్టీలో నిజాయితీగా, కష్టపడి పని చేసే కార్యకర్తలను పక్కన పెట్టి, ఆర్థిక స్థితి, వ్యక్తిగత ప్రయోజనాలే ప్రాతిపదికగా తీసుకుని బీ ఫారంలు ఇవ్వడం వల్ల తనతో పాటు ఇతర డివిజన్లలోని పార్టీ విధేయులకు కూడా తీవ్ర అన్యాయం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ విధానం వల్ల పార్టీ మూల సిద్ధాంతాలు దెబ్బతింటున్నాయని వ్యాఖ్యానించారు. గత 30 సంవత్సరాలుగా ఆర్ ఎస్ ఎస్ నేపథ్యంతో పాటు బీజేపీ బలోపేతం కోసం గ్రామస్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు నిరంతరం పనిచేశానని గుర్తు చేశారు. అయినా కూడా తన సేవలకు కనీస గుర్తింపు కూడా లభించకపోవడం మానసిక వేదనకు గురిచేసిందన్నారు. ప్రాణ సమానంగా భావించిన పార్టీని తీవ్ర బాధతో వీడుతున్నానని ప్రకటించిన భేతి మహేందర్ రెడ్డి, భవిష్యత్తులో ప్రజా సమస్యల పరిష్కారం కోసం తన పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. పార్టీ నాయకత్వం అయినా ఈ తరహా నిర్ణయాలపై ఆత్మపరిశీలన చేసుకోవాలని ఆయన కోరారు.

# ఎన్నికలు ఏవైనా విజయం కాంగ్రెస్ దే

- పదేళ్లు అధికారంలో ఉండేది కాంగ్రెసే
- డిసిసి అధ్యక్షులు శాసనసభ్యులు మేడిపల్లి సత్యం


( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ ఫిబ్రవరి 3 )



మున్సిపాలిటీలు, కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయదుందుభి మోగిస్తుందని కరీంనగర్ డిసిసి అధ్యక్షులు, చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పట్ల రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. ఎన్నికలు ఏవైనా విజయం కాంగ్రెస్ పార్టీదే అన్నారు. మంగళవారం స్థానిక వీ పార్క్ హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీని ఓడించేందుకు బిజెపి బిఆరెస్ కలిసి కుట్ర పన్నుతున్నాయని ఆరోపించారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా కాంగ్రెస్ విజయం తథ్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలో మెజార్టీ మున్సిపాలిటీలు, కార్పొరేషన్ లు గెలుచుకుంటామని పేర్కొన్నారు. టికెట్ రాని ఆశవహులు నిరాశ పడవద్దని భవిష్యత్తులో నామినేటెడ్ పదవులు ఉంటాయని, కష్టపడిన కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందని, వారిని కడుపులో పెట్టుకొని కాపాడుకుంటామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. గెలుపే లక్ష్యంగా అభ్యర్థుల ఎంపిక జరిగిందని, టికెట్ రానివాళ్లు నిరాశ పడద్దని వారికి తగిన గుర్తింపు గౌరవం లభిస్తుందని హామీ ఇచ్చారు. ఎన్నికల్లో కరీంనగర్ జిల్లాలో హుజురాబాద్ జమ్మికుంట చొప్పదండి కరీంనగర్ కార్పొరేషన్ స్థానాలు కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. భారతీయ రాష్ట్ర సమితి పార్టీ పని అయిపోయిందని ప్రతిపక్ష పార్టీగా కూడా టిఆర్ఎస్ ఫెయిల్ అయిందని అందుకే ప్రజలు ఎంపీ ఎలక్షన్లో గుండు సున్నా ఇచ్చారని సత్యం ఎద్దేవా చేశారు. ఈనెల 5న చొప్పదండి నియోజకవర్గంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభ ఉంటుందని ఈ సమావేశంలో జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా మంత్రులు శ్రీధర్ బాబు పొన్నం ప్రభాకర్ అడ్లూరి లక్ష్మణ్ ఇతర ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో రెండు సంవత్సరాల్లో కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయాలను రానున్న మూడు సంవత్సరాల్లో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలను ముఖ్యమంత్రి ప్రకటిస్తారని ఈ సందర్భంగా సత్యం వివరించారు. కాంగ్రెస్ పార్టీ 10 సంవత్సరాలు అధికారంలో ఉంటుందని కార్యకర్త నిరాశ పడదని ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు అందరూ కలిసికట్టుగా పనిచేసి ఎన్నికల్లో విజయం కోసం కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ సత్తు మల్లేశం పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలి -

- కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ పిలుపు



( శరత్ రావు - బ్యూరో : కరీంనగర్, జనవరి 3)

ఉమ్మడి కరీంనగర్ జిల్లా మున్సిపల్ కార్పొరేషన్ మరియు మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా, ఫిబ్రవరి 5న చొప్పదండి నియోజకవర్గం గుమ్లాపూర్ గ్రామంలో నిర్వహించనున్న బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ బహిరంగ సభ మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమవుతుందని తెలిపారు. సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఉమ్మడి జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు, డీసీసీ అధ్యక్షులు, కార్పొరేషన్ చైర్మన్లు, పార్టీ ముఖ్య నేతలు హాజరుకానున్నారని వెల్లడించారు. ఈ నేపథ్యంలో కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థులు తమ తమ డివిజన్ల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలను సమీకరించి బహిరంగ సభకు తరలించి, సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం, ఎన్నికల ప్రచారానికి ఈ సభ కీలకమని పేర్కొంటూ, పార్టీ శ్రేణులంతా సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని ఘన విజయంగా నిలపాలని వైద్యుల అంజన్ కుమార్ పిలుపునిచ్చారు.

## మున్సిపాలిటీ ఎన్నికల భద్రతపై రాష్ట్ర డీజీపీ దృశ్య సమీక్ష

మెదక్, ఫిబ్రవరి 03 ( ప్రజా తీర్పు):



మున్సిపల్ ఎన్నికల చట్టాలపై పోలీసు అధికారులకు లీగల్ అవగాహన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా నేపథ్యంలో మున్సిపాలిటీ ఎన్నికల భద్రతపై రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి, ఐపీఎస్., ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జిల్లా ఎస్పీలు, పోలీస్ కమిషనర్లు, అధికారులతో దృశ్య సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మెదక్ జిల్లా పోలీసు కార్యాలయం నుండి జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్., జిల్లాలోని పోలీసు అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఎన్నికలను పూర్తి శాంతియుతంగా, స్వచ్ఛందంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రతి స్థాయి పోలీసు అధికారి పూర్తి అప్రమత్తతతో విధులు నిర్వర్తించాలని డీజీపీ ఆదేశించారు. నామినేషన్ దశ నుంచి పోలింగ్, కౌంటింగ్, ఫలితాల అనంతరం వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. గత ఎన్నికల్లో నేరచరిత్ర కలిగిన వ్యక్తులు, రౌడీషీటర్లు, రిస్క్ ఎలిమెంట్స్‌పై ముందస్తు బైండోవర్ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మండల, పోలీస్ స్టేషన్ వారీగా సమస్యాత్మక మరియు అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై పూర్తి అవగాన కలిగి ఉండాలని, ఎన్నికల రోజు మరియు కౌంటింగ్ రోజున ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. విజేత ర్యాలీలపై ముందస్తు నియంత్రణ చర్యలు తీసుకోవాలని కూడా సూచించారు. మున్సిపల్ ఎన్నికల చట్టాలపై రాష్ట్ర పోలీసు లీగల్ అడ్వైజర్ శ్రీ ఏపూరి రాములు పోలీసు అధికారులకు సమగ్ర లీగల్ అవగాహన కల్పించారు. ఎన్నికల సమయంలో అక్రమ మద్యం తయారీ, నిల్వ, రవాణా, అమ్మకాలపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో డీజీపీ అడిగిన ప్రశ్నలకు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్., జిల్లా వ్యాప్తంగా చేపడుతున్న భద్రతా చర్యలు, బందోబస్తు ప్రణాళికలు, పోలీసు బలగాల వినియోగంపై వివరించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ మహేందర్, డీఎస్పీలు ప్రసన్న కుమార్, రంగా నాయక్, సీఐలు రాజశేఖర్ రెడ్డి, కృష్ణమూర్తి, సందీప్ రెడ్డి, ఆర్ఐలు రామకృష్ణ, శైలేందర్, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## గెలిచిన తరువాత పార్టీ వీడను దైవం తల్లిదండ్రుల సాక్షిగా ప్రమాణం

- బీజేపీ కార్పొరేటర్ అభ్యర్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న కేంద్ర మంత్రి బండి సంజయ్

( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ ఫిబ్రవరి 3 )



అయారాం గయారాం సంస్కృతితో రాజకీయాలు కంపుకొడుతున్న ఈ తరుణంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న కార్పొరేటర్ అభ్యర్థులతో గత రెండ్రోజులుగా వినూత్న రీతిలో ప్రతిజ్ఞ చేయిస్తున్నారు. గెలిచిన తరువాత పార్టీని వీడబోనని, పార్టీకి అంకిత భావంతో పనిచేస్తానని, కరీంనగర్ అభివృద్ధితోపాటు దేశం కోసం, సమాజం కోసం పనిచేస్తానని ప్రతిజ్ఞ చేయిస్తున్నారు. తొలిరోజు కిసాన్ నగర్, కాపువాడ మారుతీనగర్ చౌరస్తాలో నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ మీటింగుల్లో 5 డివిజన్ల బీజేపీ అభ్యర్థులతో ప్రతిజ్ఞ చేయించిన బండి సంజయ్ మంగళవారం కోతిరాంపూర్ చౌరస్తా, పాత లేబర్ అడ్డా వద్ద నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో 9, 39. 40, 62, 63, 64 డివిజన్లలో పోటీ చేస్తున్న బీజేపీ అభ్యర్థులతో ప్రతిజ్ఞ చేయించడం గమనార్హం. " నేను నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం శక్తివంచన లేకుండా ప్రయత్నిస్తానని, దేశం కోసం, సమాజం కోసం, ధర్మం కోసం పనిచేస్తానని, గెలిచిన తరువాత భారతీయ జనతా పార్టీలోనే కొనసాగుతానే తప్ప ఇతర పార్టీల్లోకి వెళ్లే ప్రసక్తే లేదని, నిరంతరం పార్టీ కోసం నిబద్ధతతో నిజాయితీతో అంకిత భావంతో పనిచేస్తానని దైవ సాక్షిగా, నాకు జన్మనిచ్చిన నా తల్లిదండ్రుల సాక్షిగా ప్రమాణం చేయిస్తున్నారు.

## రోడ్డు నిర్మాణాన్ని అడ్డుకోవడం సరికాదు

- ఎమ్మెల్యే గంగుల కమలాకర్

( శరత్ రావు - బ్యూరో : కరీంనగర్, జనవరి 3 )



కరీంనగర్ నగరంలోని 21వ డివిజన్ పరిధిలోని శ్రీ విజయ దుర్గ కాలనీ సమీపంలో మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఆపరాదని కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ స్పష్టం చేశారు. ఇటీవల ఎమ్మెల్యే గంగుల కమలాకర్ భూమి పూజ నిర్వహించిన అనంతరం రోడ్డు నిర్మాణ పనులను కాంట్రాక్టర్ ప్రారంభించగా, పనులు సజావుగా కొనసాగుతున్న సమయంలో డివిజన్‌కు సంబంధం లేని వ్యక్తి కావాలని తప్పుడు ఫిర్యాదు చేయడంతో పోలీసులు పనులను నిలిపివేయడం జరిగిందని కాలనీవాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే గంగుల కమలాకర్ రోడ్డు నిర్మాణ స్థలాన్ని సందర్శించి, ప్రజల సౌకర్యార్థం మున్సిపల్ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను కొంతమంది భూకబ్జాదారులు అడ్డుకోవడం దురదృష్టకరమని అన్నారు. ఆధారాలు లేకుండా ఫిర్యాదు చేసిన వారికి మద్దతుగా పోలీసులు వ్యవహరించడంపై రూరల్ సీఐ కొటేశ్‌ను ఆయన ప్రశ్నించారు. అభివృద్ధి పనులు వెంటనే పునఃప్రారంభించి పూర్తిచేయేందుకు తగిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు. లేనిపక్షంలో కాలనీవాసుల ఆధ్వర్యంలో తామే అక్కడే ఉండి రోడ్డు నిర్మాణం పూర్తయ్యే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌తో పాటు సుమారు 50 మంది శ్రీ విజయ దుర్గ కాలనీ వాసులు పాల్గొన్నారు.



## శేష జీవితాన్ని సమాజ సేవకు వినియోగించాలి

- కలకొండ రవీందర్ రెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి

( ప్రజాతీర్పు ప్రతినిధి కోహెడ ఫిబ్రవరి 3 )

ప్రతి ఉద్యోగికి పదవి విరమణ అనేది తప్పనిసరి అని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కలకొండ రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. పదవి విరమణ అనంతరం ఉద్యోగులు కొంత ఖాళీ సమయాన్ని సామాజిక సేవా కార్యక్రమాలకు కేటాయించాలని కోరారు. తద్వారా కాలక్షేపశీ మానసిక ప్రశాంతత శారీరకంగా ఆరోగ్యవంతంగా ఉంటారని తెలిపారు. మంగళవారం సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న గౌటే శివరాజ్ పదవీ విరమణ కార్యక్రమశీలో మాట్లాడారు. పదవీ విరమణ అనేది ప్రతి ఉద్యోగికి తప్పనిసరి అని,గత 23 సంవత్సరాలుగా వివిధ కళాశాలల్లో విధులు నిర్వహించి మంచి పేరు సంపాదించుకున్నరని అన్నారు. శివరాజ్ శేష జీవితం ఆయురారోగ్యాలతో సంతోషంగా గడవాలని ఆకాంక్షించారు. పదవి విరమణ తర్వాత మీ సేవలు విద్యార్థులకు, సమాజ సేవకు ఉపయోగించాలని అన్నారు. ఈ సందర్భంగా శివరాజును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ బాలుర కళాశాల ప్రిన్సిపాల్ గంగాధర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ యాదగిరి, అధ్యాపకులు రాజమౌళి రాజేశ్వర్ రెడ్డి వెంకట్ రెడ్డి రజిత నీరజ సీతారామయ్య అశోక్ నరేష్ సుజాత విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవమైన మూడవ వార్డు సులువ నాగలక్ష్మి చంద్రశేఖర్

### మూడో వార్డు ప్రజలకి జీవితాంతం రుణ పడి ఉంటాం

సూర్యాపేట జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ప్రజాతీర్పు ఫిబ్రవరి / 03



సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గం లోని మున్సిపాలిటీ నందు గతంలో టిఆర్ఎస్ పార్టీ నుండి 3 వార్డ్ కౌన్సిలర్ గా కోతి సంపత్ రెడ్డి గెలుపొంది బీఆర్ ఎస్ పార్టీలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై గొంతెత్తి ప్రశ్నిస్తూ టిఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ అయి, వైస్ చైర్మన్ గా ఎన్నికై తన వార్డులో కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేసి హుజూర్నగర్ మున్సిపాలిటీలోనే అత్యంత ఎక్కువ నిధులను ఖర్చు చేసి మూడో వార్డును హుజూర్ నగర్ మున్సిపాలిటీలోనే నెంబర్ వన్ గా నిలిపిన ఆయన నేటి మున్సిపాలిటీ ఎన్నికలలో మూడో వార్డు బీసీ కావడంతో మూడో వార్డులో కాంగ్రెస్ పార్టీ నుండి పలువురు బరిలో ఉన్న తాను 25 వార్డ్ జనరల్ స్థానంలో పోటీ చేసేందుకు తన మిత్రుడు శ్రేయోభిలాషి తన అనుచరుడు అయిన సులవ చంద్రశేఖర్ ను ఒప్పించి 3వార్డు లో సులవ నాగలక్ష్మి చంద్రశేఖర్ ను పోటీలో నిలిపి ప్రత్యర్థులను తనదైన శైలిలో ఒప్పించి మరీ బరిలోనుండి తప్పించి సులవ నాగలక్ష్మి చంద్రశేఖర్ కు ఏకగ్రీవం చేయించి కాంగ్రెస్ పార్టీకి మూడో వార్డును బహుమతిగా ఇచ్చాడు. ఉత్తమ్ పద్మావతి సాక్షి గా మూడో వార్డు ప్రజలకి అంకితం చేస్తున్నామనిమూడో వార్డు ప్రజలకి జీవితాంతం రుణ పడి ఉంటామని 25 వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోతి సంపత్ రెడ్డి,3వ వార్డు కౌన్సిలర్ సులవ నాగలక్ష్మి చంద్రశేఖర్ లు అన్నారు. తమకు సహకరించిన తమ శ్రేయోభిలాషులకు,కార్యకర్తలకు, కార్యకర్తలకు నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పార్టీకి నిబద్ధతే ప్రథమ కర్తవ్యం - బండి సంజయ్.

( శరత్ రావు - బ్యూరో : కరీంనగర్,జనవరి 3 )




కరీంనగర్ నగర రాజకీయాల్లో విశ్వాసం, నిబద్ధతకు ప్రాధాన్యం ఇస్తూ భారతీయ జనతా పార్టీ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న బీజేపీ కార్పొరేటర్ అభ్యర్థులతో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రత్యేకంగా ప్రతిజ్ఞ చేయించారు. రాజకీయాల్లో పెరుగుతున్న "అయారాం--గయారాం'' ధోరణికి చెక్ పెట్టాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. గెలిచిన తర్వాత పార్టీని వీడకుండా, బీజేపీలోనే కొనసాగుతూ ప్రజలకు అంకిత భావంతో సేవ చేయాలనే స్పష్టమైన సంకల్పాన్ని అభ్యర్థుల చేత ప్రతిజ్ఞ రూపంలో ప్రకటింపజేశారు. గత రెండు రోజులుగా నగరంలోని పలు ప్రాంతాల్లో జరిగిన ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో ఈ ప్రతిజ్ఞ కార్యక్రమం కొనసాగింది. మొదటి రోజు కిసాన్‌నగర్, కాపువాడ మారుతీనగర్ చౌరస్తాలో నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ మీటింగుల్లో ఐదు డివిజన్ల అభ్యర్థులతో ప్రతిజ్ఞ చేయించారు. రెండో రోజు కోతిరాంపూర్ చౌరస్తా, పాత లేబర్ అడ్డా వద్ద జరిగిన ప్రచార సభలో 9, 39, 40, 62, 63, 64 డివిజన్ల బీజేపీ అభ్యర్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా అభ్యర్థులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని, ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేస్తామని, కరీంనగర్ అభివృద్ధితో పాటు దేశం, సమాజం, ధర్మ పరిరక్షణ కోసం శక్తివంచన లేకుండా సేవ చేస్తామని ప్రమాణం చేశారు. అలాగే గెలిచిన తర్వాత భారతీయ జనతా పార్టీలోనే కొనసాగుతామని, ఇతర పార్టీల వైపు వెళ్లబోమని దైవసాక్షిగా, తల్లిదండ్రుల సాక్షిగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా బీజేపీ అభ్యర్థుల్లో బాధ్యత, నిబద్ధత, ప్రజల పట్ల జవాబుదారీతనాన్ని మరింత బలోపేతం చేసినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి.

# షాద్ నగర్ ను దోచుకోలేదు.. ప్రజల సొమ్ము దాచుకోలేదు..!

- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- రెండేళ్లు ఎంతో కష్టపడి పనిచేశా
- ప్రజలు మన వైపే.. చేసిన అభివృద్ధి వాళ్లకు చెప్పండి..
- వార్డు అభ్యర్థులకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దిశా నిర్దేశం..
- ప్రతి ఓటరును కలవండి.. వాళ్లకు గౌరవం ఇవ్వండి..
- ఒకరికొకరు సహకరించుకోండి: ఎమ్మెల్యే
- అభ్యర్థులకు బిఫారంల అందజేత..
- అభ్యర్థులను గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి పిలుపు

**షాద్నగర్,ఫిబ్రవరి 3(ప్రజా తీర్పు ప్రతినిధి):**

రెండేళ్ల పాలనలో షాద్ నగర్ ను దోచుకోలేదు..అవతలి పార్టీలలా ప్రజల సొమ్ము దాచుకోలేదు.. క్షణం విరామం లేకుండా పనిచేశాను.. కోట్ల రూపాయలు వెచ్చించి వార్డుల వారీగా అభివృద్ధి చేశాను.. నిర్భయంగా ప్రజల మధ్యకు వెళ్ళండి.. చేసిన పనులు చెప్పండి.. గౌరవంగా ఓటు అడగండి.. విశ్వాసంతో ముందడుగు వేసి గెలవండి..ముందే చెబుతున్నాను అవినీతి అక్రమాలకు తావులేదు గెలిచిన వారు ఖచ్చితంగా అక్రమాలకు దూరంగా ఉండాలి ప్రజలకు పూర్తిగా సేవ చేయాలి.. ఎవరైనా అక్రమాలకు పాల్పడితే సహించను అంటూ షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మున్సిపల్ టికెట్ లభించిన అభ్యర్థులకు దిశా నిర్దేశం చేశారు. మున్సిపాలిటీ ఎన్నికలను పురస్కరించుకొని తన స్వగృహంలో మంగళవారం అభ్యర్థులకు బీఫారంలు మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి, సీనియర్ నేత తంద్ర కాశీనాథ్ రెడ్డి, తదితర పట్టణ ముఖ్య నాయకులతో కలిసి లాంఛనంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి సిఫార్సులు లేకుండా పారదర్శకంగా వార్డుల వారీగా సర్వే నిర్వహించి అభ్యర్థులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. దీనిని అర్థం చేసుకొని టికెట్ రానివారు కూడా పార్టీ కోసం పనిచేయాలని సూచించారు. అలాంటివారికి భవిష్యత్తులో అవకాశాలను కల్పిస్తానని స్పష్టం చేశారు. ఈ ప్రక్రియలో పారదర్శకంగా పనిచేసిన సీనియర్ నేతలకు, యువ నాయకులకు ఆయన అభినందనలు తెలిపారు.దీనివల్ల ఒకరిద్దరు సీనియర్ నేతలకు అవకాశం ఇవ్వలేకపోయామని,కానీ వారు కూడా దీనిని అర్థం చేసుకున్నారని అన్నారు.రెండేళ్ల క్రితం ప్రతి కార్యకర్త సంకల్పంతో నన్ను గెలిపించారని,ఎన్నో ఒడిదుడుకులు తట్టుకుంటూ ముందుకు వెళ్లానని అన్నారు. అవకాశం రావడం పెద్ద విషయం కాదు కానీ విజయం సాధించడం..విజయం సాధించాక ఆ పేరును నిలబెట్టుకోవడం కష్టమని అన్నారు. ప్రతి అభ్యర్థి కూడా తమ తమ వార్డుల్లో ఉన్న కాంగ్రెస్ నాయకులను, కార్యకర్తలను కలుపుకొని ముందుకు వెళ్లాలని సూచించారు.అదేవిధంగా ప్రతి ఓటర్లను తప్పనిసరిగా కలవాలన్నారు. పెద్దవాళ్లను గౌరవిస్తూ వారి పాదాలకు నమస్కారం చేసిన తప్పులేదని తెలిపారు.తాను జూబ్లీహిల్స్ ఎన్నికల్లో అలాగే చేశానని చెప్పారు.ఇక ప్రతి అభ్యర్థి తమ స్వార్థం మాత్రమే చూసుకోకుండా ఇతర వార్డుల్లో తెలిసిన వాళ్ళు ఉంటే ఆ వార్డుల్లో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేయించే బాధ్యత తీసుకోవాలని సూచించారు.వార్డుల్లో ఉన్న సమస్యలు ప్రస్తావనకు వస్తే నిర్భయంగా హామీ ఇవ్వండి..వాళ్లకు శంకరన్న పేరు చెప్పండి.. కచ్చితంగా ఆ పనిని చేసే బాధ్యత తాను తీసుకుంటానని అన్నారు.గెలుపు కోసం బలంగా ప్రయత్నించడం..ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం..నమ్మకంగా ముందుకు సాగడం..ప్రతి ఒక్కరితో సత్సంబంధాలు కలిగి ఉండడమే విజయాన్ని ఇస్తుందని,లేదంటే ప్రజలు ఛీ కొట్టే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. ప్రజలు అంతా మన వైపే ఉన్నారు.ఎందుకంటే ఈ గడిచిన రెండేళ్లలో ఎవరిని దోచుకోలేదు దాచుకోలేదు



ఇబ్బందులు పెట్టలేదు దాడులు దౌర్జన్యాలు చేయలేదు..ఒక సాదాసీదా మనిషిగా ఎమ్మెల్యేగా మీతో ఉన్నాను ఎంతోమంది పార్టీలో పతీతంగా తనతో సంబంధాలు ఏర్పరుచుకున్నారని అందరూ మెచ్చుకుంటున్నారని ఇలాంటి క్రమంలో అందరం కలిసికట్టుగా జతకట్టి పట్టణాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.చెన్నయ్యతో మాట్లాడండి:ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పార్టీలో సీనియర్ నాయకుడిగా ఎన్నో సేవలు చేసినప్పటికీ పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్యకు అవకాశం ఇవ్వలేకపోయామని, రిజర్వేషన్లు ఇతరత్రా వచ్చిన ఇబ్బందుల కారణంగా ఈ పరిస్థితి ఏర్పడిందని వివరణ ఇచ్చారు. వార్డులలో అవకాశం పొందిన ప్రతి ఒక్కరు చెన్నయ్యను కలిసి ఎన్నికలలో ఆయన సహకారాన్ని తీసుకోవాలని సూచించారు. టికెట్లు రాక నిరాశ పొందిన ప్రతి ఒక్కరితోనూ తాను మాట్లాడుతానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. చేన్నయ్యకు భవిష్యత్తులో మంచి అవకాశం ఉంటుందని అది జరుగుతుందని అన్నారు.కేఎల్ఆర్ ను చూసా..ఇప్పుడు శంకర్ ని చూస్తున్నా:మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి అప్పట్లో కేఎల్ఆర్ ను చూశాను.. ఆయన హయాంలో ఏ కాంట్రాక్టర్ దగ్గర ఒక్క రూపాయి ఆశించేవాడు కాదు,అధికారులు గానీ,నాయకులు గానీ ఆశిస్తే ఊరుకునే వాడు కాదు.. అలాంటి వ్యక్తిని మళ్లీ వీర్లపల్లి శంకర్ రూపంలో చూస్తున్నాను..అంటూ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను ప్రశంసించారు. మున్సిపాలిటీలో శంకర్ అధికారంలోకి వచ్చాక గతంలో ఎన్నడూ లేనంత అభివృద్ధి జరిగిందని అన్నారు.రహదారులు ఇప్పుడు శంకర్ హయాంలో అందంగా తయారయ్యాయని చమత్కరించారు.నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తూ అత్యద్భుతంగా పనులు చేస్తున్నాడని అన్నారు. 1,350 కోట్లు కేవలం రెండేళ్లలో తీసుకువచ్చి పనులు చేయడం సాధారణమైన విషయం కాదని అన్నారు. అభ్యర్థులు వార్డుల్లో విజయం కోసం ఎవరో ప్రశ్నిస్తారని భయపడాల్సిన అవసరం లేదని అన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేసిన పనులను చెప్పి ఓటు అడగాలని అన్నారు. నాయకులుగా ఎదిగేవారికి నోటి దురుసు పనికిరాదని, మర్యాదగా వ్యవహరించాలని సూచించారు. టికెట్ల కేటాయింపు పూర్తిస్థాయి విచారణ అనంతరమే జరిగిందని, ఎమ్మెల్యే పారదర్శకంగా చేశారని అన్నారు. మున్సిపల్ చైర్మన్ పీఠం సంబంధించి ఎవరికి మాట ఇవ్వలేదని,గెలిచిన అభ్యర్థులు ఎన్నుకున్న వ్యక్తికే ఇవ్వడం జరుగుతుంది కాబట్టి దానిపై అపోహలు, ప్రచారాలు మానుకోవాలని హితువు పలికారు. ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి పనులే వారడులో అందరినీ గెలిపిస్తాయని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఎవరేమన్నారంటే..? కాంగ్రెస్ అధికారంలో ఉంది.. గెలిస్తే బోలెడన్ని నిధులు తెచ్చి పనులు చేస్తుంది.. బీఆర్ఎస్ అభ్యర్థులకు మురిగిపోతుంది.. ఈ విషయాన్ని అభ్యర్థులు ఓటర్లకు అర్థమయ్యేలా చెప్పాలి.. శ్యాంసుందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పార్టీ టికెట్ల విషయంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నిష్పక్షపాతంగా వ్యవహరించారు. ప్రజల మనసుల్లో ఉన్న అభ్యర్థులకే అవకాశం అందించారు. కాబట్టి దీనిని అర్థం చేసుకొని టికెట్ రాలేదని నిరాశ పడకుండా పార్టీకి సహకరించండి. రఘునాయక్,గిరిజన ఆదివాసి కోఆర్డినేటర్.. ప్రతి ఓటరును కలవండి.. ఇప్పటిదాకా ఏం చేశాం..ఇంతకుముందు ఏం చేస్తాం అనేది స్పష్టంగా చెప్పండి.. కాంగ్రెస్ అధికారంలో ఉంటేనే అభివృద్ధి సాధ్యం..ఇది ఓటర్లకు తెలిసేలా చెప్పండి. మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేను చైర్మన్ పదవిని ఆశించాను..కానీ రిజర్వేషన్ కారణంగా అవకాశాన్ని పొందలేక పోయాను.. అయినా నేను నిరాశ చెందలేదు.. ఎవరు నిరాశ చెందాల్సిన అవసరం లేదు.. భవిష్యత్తులో అవకాశాలు వెతుక్కుంటూ వస్తాయి.. మన పని మనం చేసుకుంటూ ముందుకు వెళ్లాలి.. చెంది తిరుపతిరెడ్డి, సీనియర్ నేత ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేల సహకారంతో అవకాశాన్ని అందిపుచ్చుకున్నాం.. కానీ వారు వార్డుల్లో ప్రచారానికి రావాలి.. మమ్ములను గెలిపించేందుకు తమ వంతు కృషి చేయాలి.. మమ్ములను గెలిపించే బాధ్యత కూడా వాళ్ళదే.. వన్నాడ ప్రకాష్ గౌడ్ షాద్ నగర్ లో కౌన్సిలర్ కు పోటీ చేసే అభ్యర్థులు ఏ వార్డుకైనా వెళ్లి ధైర్యంగా ఓటు అడగవచ్చు. ఎందుకంటే ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్ని వార్డుల్లోనూ అభివృద్ధి పనులు చేశారు. కాబట్టి విజయం మనదే.. అగ్గనూరు విశ్వం, మాజీ మున్సిపల్ చైర్మన్ తెలంగాణలో ఎక్కడ కూడా మున్సిపల్ ఎన్నికలు ఇంత పారదర్శకంగా జరగలేదు.. ఒక్కొక్కరి మీద నాలుగు సార్లు సర్వేలు నిర్వహించి అభ్యర్థులను ఎంపిక చేశారు. కచ్చితంగా అందరూ గెలుస్తారని నమ్మకంతో ఉన్నాం. దామోదర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ అభ్యర్థులు ఎదిగిన కొద్దీ ఒదిగి ఉండాలి..అప్పుడే ప్రజల్లో మన పట్ల విశ్వాసం ఉంటుంది.చేసే పనులే చెప్పండి.. నిజాయితీగా ఓట్లు అడగండి..ఎమ్మెల్యే చేసిన మంచి పనులు మీకు శ్రీరామరక్ష. బాలరాజు గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి పనుల్లో దూసుకుపోతుంది.ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చాలా బాగా పనిచేస్తున్నారు.కాబట్టి అన్ని వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ఆశిస్తున్నాను.. అగ్గనూరు విశాల, మాజీ పట్టణ సర్పంచ్.



## మళ్లీ పెరిగిన పుత్తడి-వెండి

గత మూడు రోజులుగా తగ్గుతూ వచ్చిన బంగారం ధరలు మళ్లీ పుంజుకున్నాయి. ఢిల్లీ బులియన్ మార్కెట్లో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన గోల్డ్ ధర రూ.5 వేలు లేదా 3.3 శాతం ఎగబాకి రూ.1,57,700కి చేరుకున్నది. సోమవారం ఇది రూ.1,52,700గా ఉన్నది. పసిడితోపాటు వెండి ధరలు పెరిగాయి. కిలో వెండి రూ.24 వేలు ఎగబాకి రూ.2.84 లక్షలకు చేరుకున్నది. అలాగే హైదరాబాద్ బులియన్ మార్కెట్లో పదిగ్రాముల బంగారం ధర రూ.3 వేలు పెరిగి రూ.1,57,500 పలికింది. 22 క్యారెట్ ధర రూ.1,39,100గా నమోదైంది. కిలో వెండి రూ.16 వేలు ఎగబాకి రూ.2.75 లక్షలకు చేరుకున్నది.



## హైదరాబాద్‌లో జీఐ అవుట్‌సోర్సింగ్ జీసీసీ

హైదరాబాద్‌లోని ఇంటర్నేషనల్ టెక్ పార్క్‌లో గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్(జీసీసీ)ని ప్రారంభించినట్టు బ్రిటన్‌కు చెందిన టెక్నాలజీ దిగ్గజం జీఐ అవుట్‌సోర్సింగ్ సంస్థ ప్రకటించింది. ఎనబ్లేర్‌తో కలిసి ఏర్పాటు చేసిన ఈ జీసీసీతో అంతర్జాతీయ క్లయింట్లకు టెక్నాలజీ సేవలు అందించనున్నట్టు ప్రకటించింది. ప్రస్తుతం ఈ సెంటర్‌లో 50 మంది విధులు నిర్వహిస్తుండగా, వచ్చే 12 నెలల్లో 100 మందిని రిక్రూట్ చేసుకోనున్నట్టు, అలాగే 2028లో మరో వంద మందిని నియమించుకోనున్నట్టు కంపెనీ సీఈవో తారిఖ్ హుస్సేన్ తెలిపారు. ఇప్పటికే సంస్థకు ముంబై, ఢిల్లీ, అహ్మదాబాద్‌లో జీసీసీలు ఉండగా, నగరంలో నెలకొల్పిన జీసీసీ అతిపెద్దదన్నారు.

## ఎన్‌ఎండీసీ లాభాల్లో క్షీణత




మైనింగ్ దిగ్గజం ఎన్‌ఎండీసీ డిసెంబర్ త్రైమాసికానికిగాను రూ.1,747 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.1,896.66 కోట్లతో పోలిస్తే 8 శాతం పడిపోయింది. కంపెనీ ఆదాయం రూ.6,942.92 కోట్ల నుంచి రూ.7,983 కోట్లకు ఎగబాకింది. రూపాయి ముఖ విలువ కలిగిన ప్రతిషేరుకు రూ.2.50 లేదా 250 శాతం మధ్యంతర డివిడెండ్‌ను కంపెనీ ప్రకటించింది.

## ట్రేడ్ డీల్‌తో బుల్‌కు కిక్కు

- ఇంట్రాడేలో 4 వేల పాయింట్లు ఎగిసిన సెన్సెక్స్
- చివరికి 2,072 పాయింట్లు లాభపడిన సూచీ
- 639 పాయింట్లు ఎగబాకిన నిఫ్టీ



బుల్ ఎట్టకేలకు రంకె వేసింది. గత కొన్ని నెలలుగా స్తబ్దుగా కొనసాగిన సూచీలు మళ్లీ దౌడ్‌తీశాయి. భారత్–అమెరికా దేశాల మధ్య ఎట్టకేలకు వాణిజ్య ఒప్పందం కుదరడంతో బుల్ ఆకాశమే హద్దుగా దూసుకుపోయింది. దేశీయ ఉత్పత్తులపై ప్రతీకార సుంకాన్ని 18 శాతానికి తగ్గిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయం మదుపరుల్లో ఉత్సాహాన్ని నింపింది. మంగళవారం ఏకంగా మూడు వేలకు పైగా పాయింట్ల లాభంతో ప్రారంభమైన సూచీలు చివరి వరకు అదే ట్రెండ్‌ను కొనసాగించింది. ఇంట్రాడేలో 4,205 పాయింట్లు ఎగిసిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు మార్కెట్ ముగిసే సమయానికి 2,072.67 పాయింట్లు లేదా 2.54 శాతం అందుకొని 83,739.13 వద్ద స్థిరపడింది.గడిచిన ఎనిమిది నెలల్లో ఒకేరోజు ఇంతటి భారీ స్థాయిలో పెరగడం ఇదే తొలిసారి. మరో సూచీ నిఫ్టీ కూడా కదంతొక్కింది. ఇంట్రాడేలో 1,252 పాయింట్లు ఎగబాకిన నిఫ్టీ చివరకు 639.15 పాయింట్ల లాభంతో 25,727.55 వద్ద ముగిసింది. ట్రేడ్ డీల్‌పై గత నాలుగు నెలలుగా భారత్–అమెరికా దేశాల మధ్య జరుగుతున్న చర్చలు నేడు కొలిక్కిరావడం సూచీల్లో జోష్ పెరిగిందని దలాల్‌స్ట్రీట్ వర్గాలు వెల్లడించాయి. ఈ ట్రేడ్ డీల్‌లో టెక్స్‌టైల్, లెదర్, జెమ్స్ అండ్ జ్యూవెల్లరీ, సీఫుడ్, కెమికల్స్ రంగాలకు చెందిన షేర్లు భారీగా పుంజుకున్నాయి. దేశీయ ఈక్విటీ మార్కెట్లలో గణనీయమైన ర్యాలీ కనబడింది..ట్రేడ్ డీల్‌తోపాటు రూపాయి బలోపేతం కావడం, ఎఫ్ఐఐలు భారీగా నిధులు కుమ్మరించడం కూడా కలిసొచ్చిందని జియోజిట్ ఇన్వెస్ట్‌మెంట్స్ హెడ్ వినోద్ నాయర్ తెలిపారు.

### ఆభరణాలు, వాహన షేర్లలో భారీ ర్యాలీ

ట్రేడ్ డీల్ ఒకేకావడంతో జెమ్స్ అండ్ జ్యూవెల్లరీ, వాహన రంగ షేర్లలో భారీ ర్యాలీ చోటు చేసుకున్నది. ప్రస్తుతం వీటిపై విధిస్తున్న 25 శాతం సుంకాన్ని 18 శాతానికి తగ్గిస్తూ అమెరికా తీసుకున్న నిర్ణయంతో ఈరంగ షేర్లు దౌడ్‌తీశాయి. గోల్డాయిమ్ ఇంటర్నేషనల్ షేరు అత్యధికంగా 20 శాతం లాభపడింది. దీంతోపాటు వైభవ్ గ్లోబల్ 9.13 శాతం, కల్యాణ్ జ్యూవెల్లర్స్ ఇండియా 4.91 శాతం చొప్పున బలపడ్డాయి. వీటితోపాటు వాహన రంగానికి చెందిన భారత్ ఫోర్జ్ 6.56 శాతం, సంవర్ధన మధర్‌సన్ ఇంటర్నేషనల్ 6.44 శాతం, సోనా బీఎల్‌డబ్ల్యూ 6.13 శాతం, సుందరం ఫాస్టనర్స్ 4.01 శాతం, బాష్ 3.10 శాతం లాభపడ్డాయి.

### సీఫుడ్, కెమికల్స్ షేర్లు కూడా..

విదేశాలకు సముద్ర ఉత్పత్తులను ఎగుమతి చేసే సంస్థల షేర్లు కూడా కదంతొక్కాయి. సీఫుడ్ ఎగుమతి చేసే సంస్థలు, ప్రత్యేక కెమికల్స్ తయారీ సంస్థల షేర్లు 20 శాతం వరకు బలపడ్డాయి. వీటిలో అవంతి ఫీడ్స్, అపెక్స్ ఫ్రోజెన్ ఫుడ్స్ షేర్లు 20 శాతం చొప్పున పెరిగాయి. దీంతో ఈ రెండు కంపెనీల షేర్లు అప్పర్ సర్క్యూట్‌ను తాకాయి. వీటితోపాటు జీల్ ఆక్వా షేరు 10.58 శాతం, కింగ్స్ ఇన్‌ఫ్రా వెంచర్స్ 7.64 శాతం, మక్క ప్రోటిన్స్ 5 శాతం, కోస్టల్ కార్పొరేషన్ 5 శాతం అధికమయ్యాయి. అలాగే కెమికల్స్ రంగానికి చెందిన ఆర్తీ ఇండస్ట్రీస్ 15.10 శాతం లాభపడగా..గుజరాత్ ఫ్లూరోకెమికల్స్ 6.82 శాతం, నవిన్ ఫ్లూరో ఇంటర్నేషనల్ 6.22 శాతం, నియోజెన్ కెమికల్స్ 6.19 శాతం, అతుల్ లిమిటెడ్ 5.25 శాతం, వినటి ఆర్గానిక్స్ 4.67 శాతం, ఎస్ఆర్ఎఫ్ లిమిటెడ్ 3.76 శాతం అధికమయ్యాయి. అదానీ పోర్ట్స్ షేరు 9.12 శాతం ఎగబాకి టాప్ గెయినర్‌గా నిలిచింది.



## యోనార్డ్‌తో అదానీ గ్రూపు జట్టు

దేశీయ కుబేరుడు గౌతమ్ అదానీ మరో వ్యాపారంలోకి అడుగుపెట్టారు. తాజాగా హెలికాప్టర్ల తయారీలోకి ప్రవేశించారు. ఇందుకోసం ఇటలీకి చెందిన ప్రముఖ హెలికాప్టర్ల తయారీ సంస్థ లియోనార్డ్‌తో అదానీ గ్రూపు ఒప్పందం కుదుర్చుకున్నది. ఈ ఒప్పందంలో భాగంగా దేశీయంగా హెలికాప్టర్ల తయారీ ఎకోసిస్టాన్ని ఏర్పాటు చేయబోతున్నాయి. ఇందుకు సంబంధించి అదానీ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్, లియోనార్డ్ కంపెనీల ప్రతినిధులు మంగళవారం ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఈ భాగస్వామ్యం ద్వారా దేశంలో ఇంటిగ్రేటెడ్ హెలికాప్టర్ తయారీ ఎకోసిస్టమ్‌ను ఏర్పాటు చేయనున్నారు. ముఖ్యంగా దేశీయ సైన్యం, వైమానిక దళాల అవసరాలను తీర్చే లక్ష్యంగా ఈ ఒప్పందం కుదిరినట్టు తెలుస్తున్నది. లియోనార్డ్ సంస్థకు చెందిన ఏడబ్ల్యూ 169 ఎం, ఏడబ్ల్యూ109 ట్రెక్కర్ హెలికాప్టర్లు దేశీయంగా తయారు చేయనున్నారు.

## టెస్లా కార్లపై ఆఫర్లు

టెస్లా అమ్మకాలు పెంచుకోవడానికి, కొనుగోలుదారులను ఆకట్టుకోవడానికి ఈఎంఐ, ఎక్స్ఛేంజ్ రాయితీలను అందుబాటులోకి తీసుకొచ్చింది. పెట్రోల్, డీజిల్ కార్లను కొనుగోలు చేసే కస్టమర్లను ఎలక్ట్రిక్ కార్ల వైపు మళ్లించడానికి సంస్థ..రూ.3 లక్షల వరకు ఎక్స్ఛేంజ్ ఇన్సెంటివ్ ఇస్తున్నట్టు ఒక ప్రకటనలో వెల్లడించింది. దీంతోపాటు మాడల్ వైను కొనుగోలు చేసిన వారు డౌన్‌పేమెంట్ కింద రూ.6 లక్షలు చెల్లించి, నెలకు రూ.49 వేల ఈఎంఐతో కారు అందిస్తున్నది.

## రూపాయి.. జిగేల్.. జిగేల్

రూపాయి జిగేల్.. జిగేల్‌మన్నది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ మంగళవారం ఒకేరోజు 117 పైసలు ఎగబాకింది. ఫారెక్స్ మార్కెట్ ముగిసే సమయానికి 117 పైసలు లేక 1.28 శాతం బలపడి 90.32 వద్ద ముగిసింది. ఆసియా కరెన్సీల్లో అత్యంతగా బలపడ్డ కరెన్సీ రూపాయి కావడం విశేషం. భారత్–అమెరికా దేశాల మధ్య ట్రేడ్ డీల్ కుదరడంతో రూపాయి దూసుకుపోయిందని, గడిచిన రెండు నెలల్లో ఒకేరోజు ఇంతటి స్థాయిలో పెరగడం ఇదే తొలిసారని ఫారెక్స్ ట్రేడర్ వెల్లడించారు. దేశీయ ఈక్విటీ మార్కెట్లు బలోపేతం కావడం కూడా రూపాయికి మరింత కిక్కునిచ్చిందన్నారు.వీటికి తోడు క్రూడాయిల్ ధరలు బలహీనంగా ఉండటం, విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు భారీగా నిధులు కుమ్మరించడం పెట్టుబడిదారుల్లో సెంటిమెంట్‌ను మెరుగుపరిచిందన్నారు. 90.30 వద్ద ప్రారంభమైన డాలర్–రూపీ ఎక్స్ఛేంజ్ రేటు ఇంట్రాడేలో 90.05 గరిష్ఠ స్థాయిని తాకగా, ఒక దశలో 90.52 కనిష్ఠ స్థాయిని కూడా తాకింది. చివరకు నిన్నటి ముగింపుతో పోలిస్తే 117 పైసలు ఎగబాకి 90.32 వద్ద స్థిరపడింది. సోమవారం కూడా రూపాయి విలువ 44 పైసలు పెరిగిన విషయం తెలిసిందే. దీంతో గడిచిన రెండు రోజుల్లో 161 పైసలు పెరిగినట్టు అయింది.





భారత్‌లో ఆసియా షూటింగ్ చాంపియన్‌షిప్ లాస్ ఏంజెల్స్ ఒలింపిక్స్‌లో ఎక్కువ బెర్తులు దక్కించుకుని పారిస్ కంటే ఎక్కువ పతకాలు నెగ్గాలనే లక్ష్యంతో ఉన్న భారత షూటర్లకు సదావకాశం. 2028 క్రీడల్లో 8 బెర్తులను ఖాయం చేసే ఆసియా రైఫిల్/పిస్టోల్ చాంపియన్‌షిప్‌నకు భారత్ ఆతిథ్యమివ్వబోతున్నది.

# భారత్‌లో ఆసియా షూటింగ్ చాంపియన్‌షిప్

### ఒలింపిక్ బెర్తులు దక్కించుకునేందుకు సదావకాశం

లాస్ ఏంజెల్స్ ఒలింపిక్స్‌లో ఎక్కువ బెర్తులు దక్కించుకుని పారిస్ కంటే ఎక్కువ పతకాలు నెగ్గాలనే లక్ష్యంతో ఉన్న భారత షూటర్లకు సదావకాశం. 2028 క్రీడల్లో 8 బెర్తులను ఖాయం చేసే ఆసియా రైఫిల్/పిస్టోల్ చాంపియన్‌షిప్‌నకు భారత్ ఆతిథ్యమివ్వబోతున్నది. వచ్చే ఏడాది ఢిల్లీలో జరుగబోయే ఈ టోర్నీకి సంబంధించి తేదీలు ఖరారు కాకపోయినా బిడ్‌ను దక్కించుకున్నట్లు నేషనల్ రైఫిల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎన్ఆర్ఏఐ) అధ్యక్షుడు కలికేశ్ సింగ్ దేవ్ తెలిపారు. ఈ టోర్నీ కంటే ముందే భారత్.. ఈ ఏడాది ఏప్రిల్ 21 నుంచి 30 వరకు జరగాల్సి ఉన్న ఐఎస్ఎస్ఎఫ్ వరల్డ్‌కప్ రైఫిల్/పిస్టోల్/షాట్‌గన్ పోటీలకు ఆతిథ్యమివ్వనున్నది. ఇది కూడా ఒలింపిక్స్‌కు క్వాలిఫికేషన్ (ఇందులో 12 బెర్తులున్నాయి) ఈవెంట్ కావడం విశేషం. స్థానికంగా ఉండే పరిస్థితులను సద్వినియోగం చేసుకుంటూ మన షూటర్లు ఎలా రాణిస్తారో చూడాలి. పారిస్ ఒలింపిక్స్‌లో 22 మంది షూటర్లు భారత్ నుంచి పోటీలో ఉండగా లాస్ ఏంజెల్స్‌లో ఆ సంఖ్యను 24కు పెంచాలనే లక్ష్యంతో ఎన్ఆర్ఏఐ ప్రణాళికలు రూపొందిస్తున్నది.

# ఇప్పుడే చెప్పలేను..



వెన్ను గాయం కారణంగా టీ20 ప్రపంచకప్ నుంచి తప్పుకున్న ఆస్ట్రేలియా పేసర్ పాట్ కమిన్స్ ఐపీఎల్‌లో అయినా ఆడతాడా? లేదా? అన్నదానిపై సందిగ్ధత కొనసాగుతున్నది. సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్)కు సారథిగా ఉన్న కమిన్స్.. గాయం నుంచి పూర్తిస్థాయిలో కోలుకోలేదు. ఐపీఎల్‌కు అతడు దూరమవనున్నాడని వార్తలు వస్తున్న వేళ కమిన్స్ స్పందిస్తూ.. 'త్వరలో నాకు మరో స్కాన్ చేయాల్సి ఉంది. ఒకవేళ అంతా బాగుంటే నేను ఐపీఎల్ కోసం సిద్ధమవుతా. టెస్టులతో పోల్చితే టీ20లు ఆడటం తేలిక' అని అన్నాడు.

# ఢిల్లీ నాలుగోసారి.. ఎలిమినేటర్‌లో గుజరాత్‌పై ఘనవిజయం

**ఢిల్లీ నాలుగోసారి.. ఎలిమినేటర్‌లో గుజరాత్‌పై ఘనవిజయం మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)లో ఢిల్లీ క్యాపిటల్స్ వరుసగా నాలుగోసారి ఫైనల్ చేరింది. టోర్నీ ఆరంభ దశలో పడుతూ లేస్తూ ఆడిన ఆ జట్టు.. కీలకమైన ఎలిమినేటర్ పోరులో మాత్రం ఆల్‌రౌండ్ ప్రదర్శనతో సత్తాచాటింది.**

**బెంగళూరుతో టైటిల్ పోరుకు సిద్ధం**



వడోదర: మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)లో ఢిల్లీ క్యాపిటల్స్ వరుసగా నాలుగోసారి ఫైనల్ చేరింది. టోర్నీ ఆరంభ దశలో పడుతూ లేస్తూ ఆడిన ఆ జట్టు.. కీలకమైన ఎలిమినేటర్ పోరులో మాత్రం ఆల్‌రౌండ్ ప్రదర్శనతో సత్తాచాటింది. వడోదరలో గుజరాత్ జెయింట్స్‌తో జరిగిన పోరులో ప్రత్యర్థిని 7 వికెట్ల తేడాతో చిత్తుచేసిన ఢిల్లీ.. ఈనెల 5న (గురువారం) ఇదే వేదికలో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ)తో అమీతుమీ తేల్చుకోనుంది. గుజరాత్ నిర్దేశించిన 169 పరుగుల లక్ష్యాన్ని క్యాపిటల్స్ 15.4 ఓవర్లలో 3 వికెట్లు మాత్రమే కోల్పోయి దంచేసింది. లిజెల్లె లీ (24 బంతుల్లో 43, 8 ఫోర్లు, 1 సిక్స్), కెప్టెన్ జెమీమా రోడ్రిగ్స్ (23 బంతుల్లో 41, 4 ఫోర్లు, 1 సిక్స్) రాణించారు. తొలుత బ్యాటింగ్ చేసిన గుజరాత్.. నిర్ణీత ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 168 వద్దే పరిమితమైంది. బెత్ మూనీ (51 బంతుల్లో 62 నాటౌట్, 6 ఫోర్లు), జార్జియా వర్హెమ్ (35) మినహా మిగిలినవారంతా విఫలమయ్యారు.

**ఆడుతూ పాడుతూ..**

లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఎప్పట్లాగే ఢిల్లీకి ఓపెనర్లు మెరుపు ఆరంభాన్నిచ్చారు. లీ, షెఫాలీ (21 బంతుల్లో 31, 7 ఫోర్లు) దూకుడుగా ఆడటంతో పవర్ ప్లేలోనే ఆ జట్టు వికెట్లేమీ నష్టపోకుండా 75 రన్స్ చేసింది. మొదట రాజేశ్వరి 3వ ఓవర్లో షెఫాలీ రెండు బౌండరీలు బాదగా డివైన్ ఓవర్లో రెండు ఫోర్లతో కలుపుకుని 17 పరుగులొచ్చాయి. రేణుకా 5వ ఓవర్లో అయితే లీ హ్యాట్రిక్ ఫోర్లతో చెలరేగగా షెఫాలీ రెండుసార్లు బంతిని బౌండరీ లైన్ దాటించింది. వర్హెమ్ రాకతో గుజరాత్‌కు డబుల్ బ్రేక్ దక్కింది. ఆమె వేసిన 8వ ఓవర్ తొలి బంతికి లీ వికెట్ల ముందు దొరికిపోగా ఆఖరి బంతికి షెఫాలీ వర్హెమ్‌కే క్యాచ్ ఇచ్చి నిష్క్రమించింది. కానీ అప్పటికే ఢిల్లీ లక్ష్యంలో సగాన్ని ఊదేసింది. వారి స్థానాల్లో క్రీజులోకి వచ్చిన వోల్వార్ట్ (32బి), జెమీమా నిలకడగా ఆడి ఆ జట్టును గెలుపు దిశగా మరింత చేరువ చేశారు. క్రీజులో కుదురుకున్నాక ధాటిగా ఆడిన జెమీమా.. విజయానికి 9 పరుగుల దూరంలో ఔట్ అయినా వోల్వార్ట్, కాప్ (4బి) లాంఛనాన్ని పూర్తిచేశారు.

**మూనీ ఒంటరి పోరాటం**

రెండో ఓవర్లోనే డెవిన్ (6)వికెట్‌ను కోల్పోయినా పవర్ ప్లేలో గుజరాత్ నిలకడగానే ఆడింది. కాప్ వేసిన 4వ ఓవర్లో 17 పరుగులు రాబట్టి జోరు మీద కనిపించిన ఆ జట్టుకు ఆరో ఓవర్లో బంతినందుకున్న నందని వరుస బంతుల్లో షాకిచ్చింది. తొలి బంతికి అనుష్క (16)ను వెనక్కిపంపిన ఆమె.. రెండో బంతికి గుజరాత్ సారథి ఆష్లీ గార్డ్‌నర్‌ను డకౌట్ చేసి కోలుకోలేని దెబ్బకొట్టింది. దీంతో గుజరాత్ స్కోరు వేగం నెమ్మదించింది. 9వ ఓవర్లో మిన్ను మణి.. కనిక అహుజా (6)నూ బోల్తా కొట్టించడంతో క్రీజులోకి వచ్చిన వర్హెమ్ (35)తో కలిసి మూనీ ఇన్నింగ్స్‌ను నిలబెట్టింది. కానీ హెన్రీ 17వ ఓవర్లో గుజరాత్‌కు డబుల్ షాకులిచ్చింది. వర్హెమ్‌తో పాటు ఫల్మలిని ఔట్ చేసి ఆ జట్టు భారీ స్కోరు చేయకుండా అడ్డుకట్ట వేసింది.

### సంక్షిప్త స్కోర్లు

గుజరాత్: 20 ఓవర్లకు 168/7 (మూనీ 62బి, వర్హెమ్ 35, హెన్రీ 3/35, నందని 2/23);

ఢిల్లీ: 15.4 ఓవర్లకు 169/3 (లీ 43, జెమీమా 41, వర్హెమ్ 2/28, రాజేశ్వరి 1/33)

# ఆసియాకప్ టోర్నీకి స్నేహిత్



చైనా వేదికగా బుధవారం నుంచి మొదలయే ఐటీటీఎఫ్-ఏటీటీయూ ఆసియా కప్ టోర్నీకి భారత యువ ప్యాడ్లర్ ఎస్ఎఫ్ఆర్ స్నేహిత్ ఎంపికయ్యాడు. హైనాన్ ఫ్రావిన్స్‌లో ఈనెల 8వ తేదీ వరకు జరుగనున్న టోర్నీలో స్నేహిత్..సింగిల్స్‌లో బరిలోకి దిగనున్నాడు. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల నుంచి 32 మంది టాప్ ర్యాంకింగ్ ప్లేయర్లతో స్నేహిత్ పోటీపడనున్నాడు. గ్రూపు దశలో వరల్డ్‌నంబర్-2 లిన్ షిండాన్(చైనా), కుయి గువాన్ హాంగ్(తైవాన్), అన్నుదలజీజ్ బు షల్బుయ్(సౌదీఅరేబియా)తో స్నేహిత్ తలపడుతాడు. ప్రతీ గ్రూపులో టాప్-2లో నిలిచిన ప్లేయర్లు మెయిన్ డ్రాకు అర్హత సాధిస్తారు. ప్రపంచంలోని టాప్ ప్లేయర్లతో పోటీ పడే అవకాశం లభించడం సంతోషంగా ఉందని యువ ప్యాడ్లర్ పేర్కొన్నాడు.



# ఆమె వల్లే ఇప్పుడు ఈ స్థాయిలో ఉన్నా.. ఎమోషనల్లైన సారా అర్జున్

సినిమా ప్రపంచంలో హీరోయిన్లుగా గుర్తింపు తెచ్చుకోవడం అంత సులభం కాదు. ఒక్క సినిమాతో సకట?స్ అయినవారు చాలా మంది ఉన్నారు. కానీ మొదటి సినిమా ఫలితం కాస్త అటు ఇటు అయితే పరిస్థితి మొత్తం మారిపోతుంది. కొన్నిసార్లు తారల జీవితాలు కూడా మారిపోతుంటాయి. ఇప్పుడు మనం మాట్లాడుకుంటున్న హీరోయిన్ సైతం ఆ జాబితాలోకి చెందినవారే. బాలనటిగా సినీ ప్రపంచంలోకి అడుగుపెట్టి ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించి మెప్పించింది సారా అర్జున్, నాన్న పొన్నియిన్ సెల్వన్ వంటి భారీ చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకుంది సారా అర్జున్. ఇటీవలే ధురంధర్ సినిమాలోనూ నటించి మెప్పించింది. ఇక ఇప్పుడు తెలుగులో యుఫోరియా అనే సినిమా చేస్తుంది. ఈ సినిమాకు గుణశేఖర్ దర్శకత్వం వహిస్తున్నారు. త్వరలోనే ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానింది. ఈ సినిమాలో భూమిక కీలక పాత్రలో నటిస్తున్నారు. ఈ సినిమా ప్రమోషన్స్ జెట్ స్పీడ్ లో జరుగుతున్నాయి. తాజాగా ఈ సినిమా ప్రమోషన్స్ లో సారా అర్జున్ మాట్లాడుతూ.. ఆసక్తికర విషయాలను పంచుకుంది. యుఫోరియా వంటి కథను ఒక నటిగా, ముఖ్యంగా యువతలో ఒకరిగా, ప్రేక్షకులకు అందించాలనే బలమైన కోరిక కలిగిందని సారా తెలిపింది. అయితే యుఫోరియా చిత్రీకరణ సమయంలోనే ఆమె ధురంధర్ కు సంతకం చేయడం విశేషం. యుఫోరియాలో చైత్రా అనే కీలక పాత్రను పోషించిన సారా, ఈ పాత్ర గురించి తెలిపింది. ఈ పాత్రను ఎంపిక చేయడానికి నీలిమ, రాగిణి ఎంతగానో కృషి చేశారట. పొన్నియిన్ సెల్వన్ లో సారా నటనను చూసి, ఈ వయసు, పాత్రకు సరిపోయే నటి సారా అర్జునే అని ఫిక్స్ అయ్యారట. ఈ పాత్రలో సారా అద్భుతంగా నటించారని చిత్ర బృందం ప్రశంసించింది. సినీ పరిశ్రమ వాతావరణంలో పెరగడం, కుటుంబ సభ్యులు కూడా ఇదే వృత్తిలో ఉండటం ఆమెకు కలిసి వచ్చింది. ఆమె తండ్రి రాజ్ అర్జున్ కథల ఎంపికలో కీలక పాత్ర పోషిస్తారని, సరైన కథలను ఎంచుకోవడంలో ఆయన చాలా కఠినంగా ఉంటారని సారా తెలిపింది. ఆయనను ఒప్పించడం అంత సులభం కాదని, కానీ యుఫోరియా కథ సారా, రాజ్ అర్జున్ ఇద్దరికీ బాగా నచ్చిందని మూవీ టీమ్ తెలిపింది.

# అందానికే అసూయ పుడుతుందేమో.. లంగావోణీలో భాగ్య శ్రీ!



అందాల ముద్దుగుమ్మ భాగ్యశ్రీ బోర్సే గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ అమ్మడు గ్లామర్‌కు ఎవ్వరైనా ఫిదా అవ్వాల్సిందే. ఈ మధ్య తన అందా చందాలతో కుర్రకారును మాయ చేస్తున్న ఈ చిన్నది, తాజాగా లంగావోణీలో ఉన్న తన క్యూట్ ఫొటోస్ షేర్ చేసింది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. అందాల భామ భాగ్య శ్రీ బోర్సే గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ అమ్మడు అందానికి ఎవ్వరైనా ఫిదా అవ్వాల్సిందే. ఈ చిన్నది తెలుగులో మిస్టర్ బచ్చన్ మూవీతో డెబ్యూ ఇచ్చి, ఎంతో మంది అభిమానుల మనసు దోచుకుంది. తన నటన, అందంతో మంచి గుర్తింపు సంపాదించుకుంది. అందాల భామ భాగ్య శ్రీ బోర్సే గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ అమ్మడు అందానికి ఎవ్వరైనా ఫిదా అవ్వాల్సిందే. ఈ చిన్నది తెలుగులో మిస్టర్ బచ్చన్ మూవీతో డెబ్యూ ఇచ్చి, ఎంతో మంది అభిమానుల మనసు దోచుకుంది. తన నటన, అందంతో మంచి గుర్తింపు సంపాదించుకుంది.

మొదటి సినిమాతో మంచి హిట్ అందుకోలేకపోయినప్పటికీ, మంచి క్రేజ్ మాత్రం సంపాదించుకుంది. సినిమా ఫ్లాప్ అయినప్పటికీ వరసగా అవకాశాలు అందుకుంటూ దూసుకెళ్తుంది. రీసెంట్ ఆంధ్రా కింగ్ తాలూకా సినిమాలో నటించి మెప్పించింది. కానీ ఈ మూవీ కూడా ఈ అమ్మడుకు హిట్ ఇవ్వలేదు. ప్రస్తుతం ఈ చిన్నది విజయ్ దేవరకొండ సరసన కింగ్ డమ్ సినిమా చేస్తుంది. అంతే కాకుండా దుల్కర్ సల్మాన్, రానాతో కూడా కలిసి నటిస్తుంది. తెలుగు, తమిళం, హిందీలో పలు సినిమాల్లో నటిస్తూ ఫుల్ బిజీ బిజీగా గడిపేస్తుంది. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది, నిత్యం తన హాట్ అంటూ క్యూట్ ఫొటోస్‌తో నెటిజన్స్‌ను తెగ ఆకట్టుకుంటుంది. ఎప్పటికప్పుడు తన గ్లామర్‌తో కుర్రకారును ఆకట్టుకుంటుంది. తాజాగా ఈ బ్యూటీ లంగావోణీలో అందంగా మెరిసిపోయింది.






# నో లాజిక్స్.. ఓన్లీ మ్యాజిక్..

మెగాస్టార్ చిరంజీవి, డైరెక్టర్ అనిల్ రావిపూడి కాంబినేషన్ లో తెరకెక్కిన సినిమా 'మన శంకరవప్రసాద్ గారు'. సంక్రాంతి సందర్భంగా విడుదలైన ఈ మూవీ సంచలన విజయం సాధించింది. బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబట్టింది. ఇప్పటివరకు ఈ సినిమాకు రూ.400 కోట్ల మేర కలెక్షన్లు వచ్చినట్లు ట్రేడ్ నిపుణులు చెబుతున్నారు. చిరంజీవి మార్క్ కామెడీ, డ్యాన్స్ లు, ఫైట్స్, అనిల్ రావిపూడి మార్క్ ఎంటర్ టైన్మెంట్ 'మన శంకరవప్రసాద్ గారు' సినిమాను సూపర్ హిట్ గా నిలిపాయి. ఇదిలా ఉంటే తాజాగా ఈ మెగా మూవీపై ప్రశంసలు కురిపించారు నటి ఖుష్బు సుందర్. మన శంకరవరప్రసాద్ గారు సినిమాను చూసిన ఆమె తన అభిప్రాయాన్ని సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. 'మన శంకర వరప్రసాద్‌గారు సినిమా చాలా అద్భుతంగా ఉంది. లాజిక్ లేదు, అంతా మ్యాజిక్ మాత్రమే. సూపర్ డూపర్ ఎంటర్‌టైన్‌మెంట్ కింగ్ అని నిరూపించుకున్న దర్శకుడు అనిల్‌రావిపూడికి నా హృదయపూర్వక అభినందనలు.తనను ప్రేమించే అభిమానుల కోసం అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చిన చిరంజీవిని చూసి చాలా గర్వంగా ఉంది. రింతకాలం మమ్మల్ని అలరిస్తూ ఉండటానికి మీకు మరింత ఉత్సాహం, శక్తి, మంచి ఆరోగ్యం లభించాలని కోరుకుంటున్నాను.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020